నవతెలంగాణ
మహబూబ్‌నగర్
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

దరఖాస్తులను తప్పులు లేకుండా నమోదు చేయాలి: తహసీల్దార్

నవతెలంగాణ- హన్వాడ



ప్రజా పాలన దరఖాస్తులను తప్పులు లేకుండా నమోదు చేయాలని తహసీల్దార్ కిష్ట నాయక్ సూచించారు సోమవారం ప్రజాపాలన దరఖాస్తు చేస్తున్న సిబ్బందిని పరిశీలించారు. దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మండలంలో 13923 దరఖాస్తులు వచ్చాయని అన్నారు 4350 జనరల్ దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈనెల 17 వరకు దరఖాస్తు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు తమ తమ గ్రామాలలో ఉన్న ప్రజాపాలన దరఖాస్తులను పూర్తి చేయాలని కోరారు.

మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోండి



బాలానగర్ : రాజాపూర్ మండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాల యాజమాన్యం అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని, మద్యం దుకాణ యాజమాన్యంపై చర్యలు తీసుకుని అధిక ధరలకు మద్యాన్ని విక్రయించకుండా చూడాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును సోమవారం రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు కలిసి వినతి పత్రం అందజేశారు. హైదరాబాదులోని మంత్రి నివాసానికి వెళ్లిన రాజాపూర్ యువకులు వైన్స్ యాజ మాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మంత్రికి విన్నవించడంతో ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలి పారు. రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అన్మగళ్ల బుగ్గయ్య, ఆదిత్య, పల్లె జనార్దన్, రాము, రామకృష్ణ, సునీల్, శ్రీను పాల్గొన్నారు.

సమాజానికి నవతెలంగాణ అవసరం

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి
- ప్రజల పక్షాన ఉండే పత్రిక 'నవతెలంగాణ'



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మన సమాజంలో జరుగుతున్న అనేక విషయాలను నీతి నిజాయితీగా ముక్కుసూటిగా వార్తల రూపంలో ప్రజలకు తెలియజేస్తున్న నవతెలంగాణ అవసరం ఎంతో ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం నవ తెలంగాణ 2024 క్యాలెండర్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రోజులలో వార్తాపత్రికలకు గుర్తింపు తగ్గుతున్న తరుణంలో ప్రభుత్వం చేసే మంచిని చెడును గ్రహించి వాస్తవాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియాలంటే పత్రికల అవసరం తప్పక ఉంటుందన్నారు. అందులో నవ తెలంగాణ అంటే నాకెంతో గౌరవం అని పేదలు కార్మికులు కర్షకుల పక్షాన నిరంతరం వార్తలు అందించడంలో ముందు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, నవతెలంగాణ డివిజన్ ఇంచార్జి ప్రవీణ్ కుమార్ విలేకరి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : నవతెలంగాణ పత్రిక నిరంతరం బడుగు బలహీన వర్గాలు కార్మికులు కర్షకులకు వారి యొక్క హక్కులను ఎప్పటికప్పుడు ఎలుగెత్తి చాటుతూ ప్రజల పక్షాన ఉండే పత్రిక నవ తెలంగాణ అని మండల పరిషత్ అధ్యక్షుడు బాలరాజ్ ఎంపీడీవో ధనుంజయ గౌడ్ తహసీల్దార్ కిష్ట నాయక్ సింగిల్ విండో చైర్మన్ కావలి వెంకటయ్య పేర్కొన్నా రూ సోమవారం మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో నవ తెలంగాణ 2024 క్యాలెండరును ఆవిష్కరించారు . ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల కోసం కష్టజీవుల కోసం కార్మికుల కోసం నిరంతరం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు నీరటి శ్రీనివాసులు, కేవీపీఎస్ నాయకులుతంకర రాములు, డబ్బా కేశవులు, సాకలి భీమయ్య ,అచ్చన్న పలువురు పాల్గొన్నారు.

దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నియోజకవర్గంలో దళారుల ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మహబూబ్ నగర్ గ్రామీణ మండలంలోని కళ్యాణ లక్ష్మి , షాదీముబారక్ 50 మంది లబ్ధిదారులకు సోమవారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు చెక్కులను అందించి మాట్లాడారు. మహిళా సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందుకు పోతున్నాం అని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం అని ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వం ఇప్పుడు సిద్ధంగా ఉంది అని ఆయన చెప్పారు. ప్రజా పాలన పేరుతో గత వారం రోజులుగా ప్రజల దగ్గరకు వచ్చి ప్రజలనుంచి అప్లికేషన్లు స్వీకరించాం అని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచితంగా మహిళలకు ప్రయాణం ప్రారంభించారు అని ఆయన చెప్పారు. దళారుల ప్రమేయం లేకుండానే ప్రజలకు సంక్షేమం పథకాలు అందుబాటులో తేవాలన్న సంకల్పం ప్రజా ప్రభుత్వం తీసుకున్నదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ గ్రామీణ మండల తహసీల్దార్ సుందర్ రాజు, నయాబ్ తహసీల్దార్ శ్యాం సుందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ గారు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లు నర్సింహరెడ్డి, ధర్మాపూర్ నర్సింహారెడ్డి, ప్రతాప్ రెడ్డి, సాయి బాబా, నాగమణి, నాగరాజు, సుధాకర్ రెడ్డి, గోవింద్ యాదవ్, మాధవ రెడ్డి, రామచంద్రయ్య, రాజు గౌడ్, మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, మరియు అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్తు లక్ష్యం కోసం చదవండి

- అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



నవతెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు భవిష్యత్తు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.సోమవారం మహబూబ్ నగర్ గ్రామీణ ఉన్నత పాఠశాలల పదవతరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సులో అడిషనల్ కలెక్టర్ మాట్లాడారు. పదవతరగతి తర్వాత ఏరంగంలోకి వెళ్ళాలన్న స్పష్టత విద్యార్థులకు ఉండాలని ఏ కోర్సు చదవాలో నిర్ణయం తీసుకుని ఆ అంశానికి సంబంధించిన జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ అన్నారు. విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అడిషనల్ కలెక్టర్ సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రవీందర్ మాట్లాడుతు పదవతరగతి పలితాలలో రాష్ట్ర స్థాయిలో జిల్లాను ముందు నిలిపేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలపై అవగాహన కల్పించేందుకు విషయ నిపుణులతో ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను రూపొందిస్తున్నట్లు తెలుపారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పదవతరగతి విద్యార్థులందరు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డిఈఓ తెలిపారు. ప్రేరణ అవగాహన సదస్సు ధర్మాపూర్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య అధ్యక్షత వహించారు. సి.యం.ఓ బాలు యాదవ్, ఏ. యం. ఓ దుంకుడు శ్రీనివాస్ మహబూబ్ నగర్ గ్రామీణ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వేంకటేశ్వరమ్మ, యం.డి. ఖాజా రవీందర్ గౌడ్ యం.డి. రహమాన్ ఉష వెంకటమ్మ సువర్ణ మండల విద్యాశాఖ అధిగారి జయశ్రీ విషయ నిపుణులు టి ఎస్. శ్రీధర్ మంజుల, ఫసియోద్దీన్ సుధాకర్, మోహన్ రెడ్డి గుముడాల చక్రవర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ఉన్నత పాఠశాలలకు సంబంధించిన 348 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ రాజు నాయక్

నవతెలంగాణ -మిడ్జిల్

కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ రాజు నాయక్ తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా సోమవారం మండలంలోని వల్లభ రావు పల్లి, వాడ్యాల్ గ్రామాలలో ఆయన పాల్గొని మాట్లాడారు.వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే ప్రచారకర్తలని అర్హత ఉన్న ఏ ఒక్కరూ కేంద్ర పథకాలను లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదనే గొప్ప లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ తో అందిస్తున్న డ్రోన్ తో మందు పిచికారి ఎలా నిర్వహించాలో ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, పోషణ్ అభియాన్, ఉజ్వల 2.0, పీఎం ఆవాస్ యోజన, విశ్వకర్మ యోజన, ముద్ర లోన్స్, సుకన్య సమృద్ధి యోజన, హటల్ పెన్షన్, పీఎం కిసాన్ నిధి, ఫసల్ బీమా యోజన, వివిధ రకాల కేంద్రం పథకాలను వివక్షకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను బాగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ప్రతి పేదవాని అభివృద్ధికి అన్ని సదుపాయాలూ అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రారంభించిందనీ, ప్రతి పథకం గ్రామంలో ఉన్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి 100% లబ్ధిదారులుంటే 100% మందికీ ఆ పథకం చేరాలనే ఉద్దేశంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామ గ్రామానికీ వెళుతోందన్నారు. నవభారత నిర్మాణంలో అమృతకాలం విశిష్టత, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఔన్నత్యంపై ప్రధాని నరేంద్రమోదీ అందించిన వీడియోల సందేశాన్ని ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ రాజేశ్వర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, శ్రీనివాసులు,డాక్టర్స్ , పంచాయతీ కార్యదర్శి, అగ్రికల్చర్ ఆఫీసర్, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, పోస్టల్ డిపార్ట్మెంట్, ఈజీఎస్, రేషన్ డీలర్, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వారు, తదితర శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రహదారి ప్రమాదాలు నివారించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి

రహదారి ప్రమాదాలు నివారించడానికి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. సోమవారం సాయంత్రం ఐడిఓసిలో జరిగిన రోడ్ సేఫ్టీ అవేర్నెస్ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ఒక టీం గా తయారయ్యి వాటిని విజిట్ చేసి ప్రమాదాలు ఏ విధంగా నివారించగలము గుర్తించాలని అదేవిధంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అత్యధికంగా ప్రమాదాలకు ట్రాక్టర్లు కారణము అవ్వడం జరుగుతుందని తెలియజేశారు. రాత్రి సమయాల్లో చాప్టర్ వెనుక భాగంలో వచ్చే వ్యక్తులకు ముందు వాహనాన్ని గుర్తించలేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయని అందుకుగాను చాక్టరులకి రేడియం స్టిక్కర్లు అతికించుకునే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. అదేవిధంగా ట్రిబుల్ రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటివి జరుగకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణంలో ఆటోలు, టాక్సీలు రహదారులపై పార్కింగ్ చేయడం వల్ల రాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని దానికి తగు నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వర్ కి ఆటోలు, టాక్సీలు పార్కింగ్ చేయడానికి బస్టాండ్ ఆవరణంలో దగ్గర కానీ పార్కింగ్ స్థలాన్ని సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాలను ఆపాలి



నవతెలంగాణ - మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని రామకొండ కాలనీలో 386 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో ఎలాంటి అను మతులు లేకుండా ఇల్లు నిర్మిస్తు న్నారని. సోమవారం తహసీల్దార్ యేసయ్య కు స్థానిక యువకులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రభుత్వ భూముల్లో ఏలాంటి అనుమతులు లేకుండా గతంలో కూడా ఇల్లు నిర్మించారు. ఇప్పుడు కూడా అనుమతులు లేకుండా ఇల్లు ఎలా నిర్మిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పం దించి ప్రభుత్వ భూ మిని కబ్జా చేసిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసు కుని ప్రభుత్వ భూమిని ప్రభుత్వ కార్యాల యాల కన్నా కేటా యిం చాలి. నిరుపేద కుటుంబాలకు ఇళ్లస్థలాలకన్నా కేటా యించాలని వారు కోరారు..

ఉచిత ప్రయాణం వలన ఆర్టీసీ గౌరవాన్ని, ప్రతిష్ట పెంచింది : ఎమ్మెల్యే

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆర్టీసీకి గౌరవాన్ని ప్రతిష్టను పెంచిందని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని రైస్ మిల్లు అసోసియేషన్ భవనంలో జరిగిన తెలంగాణ ఆర్టీసీలో ఐఎన్టియుసి, ఎస్‌డబ్ల్యుసి యూనియన్ విస్తృత స్థాయి సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అతి సామాన్యుడి నుంచి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి గా ఎదిగిన వ్యక్తి మన పాలమూరు బిడ్డ ఎ రేవంత్ రెడ్డి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు. మన ముఖ్యమంత్రి గారికి ప్రజా సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంది అని ఆయన చెప్పారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకుడు అన్ని ప్రభుత్వ వ్యవస్థలను తన గుప్పిట్లో పెట్టుకున్నా, వాటిని అన్నింటిని ఎదుర్కొని, ప్రజాక్షేత్రంలో ప్రజలను ఒప్పించి మెప్పించి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు శ్రీ రేవంత్ రెడ్డి పడిన శ్రమ చాలా గొప్పదని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ తానై పర్యటించి, ప్రజలు పడుతున్న బాధలను , సమస్యలపైన పూర్తిగా అవగాహన పొందారని, ప్రతి వ్యక్తి కి న్యాయం చేయాలనే ఆయన సంకల్పమని శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాబట్టి న్యాయమైన , ధర్మమైన , సహజమైన మీ సమస్య లను వీలైనంత త్వరగా పరిష్కరించే దిశగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తా అని ఆయన హామీ ఇచ్చారు. మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్ ప్రయాణం వలన ఆర్టీసీ గౌరవాన్ని, ప్రతిష్టను పెంచుతుంది అని ఆయన చెప్పారు. ప్రజల అవసరాలు, ఉద్యోగుల సంక్షేమం మాత్రమే ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పనిచేస్తుందన్నారు. ఆర్టీసీ ప్రజల ఆస్తి అని, అలాంటి ఆస్తిని ఇంచ్ భూమి అయిన ఆక్రమణకు గురైతే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఒప్పుకోడు అని ఆయన స్పష్టం చేశారు.రవాణా వ్యవస్థ ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ఇది అత్యవసర అవసరాలలో ఒకటి గా ఉంది అని ఆయన చెప్పారు. గతంలో దేశానికి తలమానికం గా ఉన్న ఆర్టీసీ ఎన్నో అవార్డులు రివార్డులు పొందింది అని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగులు వారి అవసరాలకు దాచుకున్న సొమ్ము ను కూడా కాజేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది అని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం లో మీ అందరికీ సరియైన న్యాయం జరుగుతుందన్నారు. మీ సంక్షేమం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, అసెంబ్లీ కోఆర్డినేటర్ శ్రీ బెక్కరి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయ కులు జి. హర్షవర్ధన్, టి.రాజేంధర్ రెడ్డి , యం.సురేందర్ రెడ్డి, అమరేందర్ రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ అహ్మద్, జనరల్ సెక్రటరీ డి.గోపాల్ , సహాయ కార్యదర్శి సాయిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ విజయబాబు, జిల్లా బాధ్యులు రాములు, భాస్కర్, శ్రీను, సాయిబాబా, సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

బిల్కిస్ బానో గెలుపు మహిళల విజయం

నవతెలంగాణ వనపర్తి : సుప్రీంకోర్టులో సాముహిక అత్యాచార బాధితురాలు బి ల్కిస్ బానో గెలుపు మహిళలందరి విజయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. హైకోర్టు ప్రసాదించిన క్షమాభిక్షను సోమవారం సుప్రీంకోర్టు రద్దు చేస్తూ తీర్పునిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. న్యాయం గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. పట్టువదలని ఆమె న్యాయ పోరాటం మహిళలందరికీ ఆదర్శప్రాయం అన్నారు. గతంలో బిల్కిస్ బానో పై 11 మంది సాముహిక అత్యాచారం చేసి, ఆమె కుటుంబ సభ్యులను హత్య చేశారని తెలిపారు. నేరం రుజువు కావడంతో హైకోర్టు వారికి జీవితకాల శిక్ష విధించిందన్నారు. గుజరాత్ బీజేపీ ప్రభుత్వం వారికి క్షమాభిక్ష కోసం సిఫారసు చేసిందని, ఫలితంగా వారు శిక్షకాలం పూర్తికాకుండానే విడుదలయ్యారని తెలిపారు. వారికి దండలు వేసి స్వాగతం పలికి ఊరేగింపు చేశారన్నారు. నేరస్తులకు క్షమాభిక్ష పై బాధితురాలు సుప్రీంకోర్టుకు వెళ్లగా నేరస్తుల క్షమాభిక్షను రద్దు చేసిందని, ఇది మహిళా లోకం విజయమన్నారు. మహిళల కేసుల్లో నేరస్తులను కాపాడే గుజరాత్ ప్రభుత్వం వంటి ప్రభుత్వాలకు ఇది కనువిప్పు కావాలని సూచించారు.

యేసు క్రీస్తు బోధనలు విశ్వ శాంతికి సోపానాలు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



యేసు క్రీస్తు బోధనలు విశ్వశాంతికి సోపాలని ఉప్పల్ చిలుకనగర్ కింగ్ జీసస్ చర్చ్ రెవరెండ్ పాస్టర్ రవికుమార్ అన్నారు. జిల్లా కేంద్రం సద్దల్ గుండ్ లోని రక్షణ దుర్గం, జీసస్ పవర్ అపోస్తలిక్ మినిస్ట్రీస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం దైవసేవకుల ఉమ్మడి జిల్లా వేదిక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పాస్టర్ రవికుమార్ క్రీస్తు సందేశం ఇచ్చారు. తండ్రి ప్రేమ నమ్మదగినదని, అది చెదరని ప్రేమని అని అన్నారు. యేసు క్రీస్తు ఒక్కడే నిజమైన రక్షకుడని, ఆ ప్రేమతో మనం జీవించాలని , ఐక్యతతో నడుచుకోవాలన్నారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా నుంచి 85 మంది పాస్టర్లు పాల్గొన్నారు. సమావేశంలో పాస్టర్లు విజయభాస్కర్, పీఏ దేవదాస్, కేటీ.బెంజెమెన్, రెవరెండ్ ప్రసాద్, జాన్ విక్టర్, శ్యామ్, జేకబ్, కొండన్న, యోహాన్, పాస్టర్ దాసరి శామ్యేల్, రాబర్ట్ వెస్లీ, ఆర్.జాన్, సురేష్, ప్రవీణ్, చంద్రశేఖర్, మునీందర్, రాజారత్నం, ఆశీర్వాదం, దాసరి సుందర్, టైటస్ రాజేందర్, డీఆర్ వీ ప్రసాద్, దాసరి క్రాంతికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానమంత్రి క్యాలెండర్‌ను ఆవిష్కరణ



నవతెలంగాణ- బాలానగర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరే ంద్ర మోడీ వికాసిత భారత్ సందర్భ యాత్రలో భాగంగా సోమవారం బాలానగర్ మండల పరిధి లోని చిన్నంగుల గడ్డ తండాలో మహ బూబ్‌నగర్ బండారి శాంతి కుమార్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి పథకాలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజలు వీక్షించారు.అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ క్యాలెండరు ఆవిష్కరించారు.రైతులు విత్తనాలు రసాయన ఎరువులు క్రిమిసంహారక మందులు డ్రోన్ టెక్నాలజీ ద్వారా రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి నాయక్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రీశైలం అవినాష్ గిరిజన మహిళలు ఈ వీడియో కాన్ఫరెన్స్ను తిలకించారు.

సజావుగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ల సమావేశం

బాలానగర్ : బాలానగర్ ఉమ్మడి మండలం డైరెక్టర్ల సమావేశం సోమవారం మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నూతనంగా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ కార్యాలయం కొత్త భవనంలోనికి ఉగాది వరకు వెళ్లనున్నట్లు ఆయన అన్నారు.షాపింగ్ కాంప్లెక్స్ ఎరువుల కర్మాగారం ఆఫీస్ కార్యాలయం అన్నిటికీ సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సీఈవో శ్యాం సుందర్ డైరెక్టర్లు పాల్గొన్నారు. వివిధ అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు

240 యూనిట్ల రక్తం సేకరణ

వనపర్తి : జనహృదయనేత అలుపెరుగని యోధుడు శాసనసభ్యులు వనపర్తి జిల్లా ఎమ్మెల్యే మెగా రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మెగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు పలు జిల్లాల్లో 240 యూనిట్లకు పైగా రక్తం సేకరించినట్లు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మధు మా ట్లాడుతూ వనపర్తి నియోజకవర్గం లో ప్రజలకు ఎవరికైనా రక్తం అవసరం ఉందంటే ఎమ్మెల్యే మేఘారెడ్డి పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ ఇస్తామని తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం మహాదానం, రక్తదానం చేయడంవల్ల ఒక నిండు కాపాడిన వాళ్ళం అవుతామని ప్రజలకు పిలు పునిచ్చారు. నియోజకవర్గంలోనే కాకుండా మహబూబ్నగర్ నల్గొండ హైద రాబాదులో జిల్లాలో మొత్తం కలిపిదాదాపు 240 పైగా యూనిట్ల రక్తం పుట్టినరోజు సందర్భంగా యువ శక్తి ఫౌండేషన్ సేకరించడం జరిగింది. వనపర్తి జిల్లా బ్లడ్ ఆర్గనైజర్స్ రాహుల్, అనిల్,ఘనపూర్ మహేందర్ భూత్పు ర్, నల్గొండ జానీ, మనోజ్ హైదరాబాద్, పాలమూరు శీనన్న యువశక్తి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2
వనపర్తి
మంగళవారం | జనవరి 9, 2024 | www.navatelangana.com



ప్రజావాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి : ప్రజావాణి అర్జీలు తక్షణమే పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం ఐడిఓసి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ పౌరుల నుండి వచ్చిన ప్రజావాణి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను పరిశీలించి కొన్నిన్నింటిని అక్కడే పరిష్కరించి మరికొన్నింటిని సంబంధిత జిల్లా అధికారులకు సిఫారసు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతు అయా శాఖల్లో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 43 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.

బిల్కిస్ బానో గెలుపు మహిళల విజయం

- జిల్లా అధ్యక్ష సహాయ కార్యదర్శులు లక్ష్మి, సాయిలీల





వనపర్తి : సుప్రీంకోర్టులో సామూహిక అత్యాచార బాధితురాలు బిల్కిస్ బానో గెలుపు మహిళల విజయమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మి, జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. హైకోర్టు ప్రసాదించిన క్షమాభిక్షను సోమవారం సుప్రీంకోర్టు రద్దు చేస్తూ తీర్పునిచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. న్యాయం గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. పట్టువదలని ఆమె న్యాయ పోరాటం మహిళలందరికీ ఆదర్శప్రాయం అన్నారు. గతంలో బిల్కిస్ బానో పై 11 మంది సామూహిక అత్యాచారం చేసి, ఆమె కుటుంబ సభ్యులను హత్య చేశారని తెలిపారు. నేరం రుజువు కావడంతో హైకోర్టు వారికి జీవితకాల శిక్ష విధించిందన్నారు. గుజరాత్ బీజేపీ ప్రభుత్వం వారికి క్షమాభిక్ష కోసం సిఫారసు చేసిందని, ఫలితంగా వారు శిక్షకాలం పూర్తికాకుండానే విడుదలయ్యారని తెలిపారు.వారికి దండలు వేసి స్వాగతం పలికి ఊరేగింపు చేశారన్నారు. నేరస్తులకు క్షమాభిక్ష పై బాధితురాలు సుప్రీంకోర్టుకు వెల్లగా నేరస్తుల క్షమాభిక్షను రద్దు చేసిందని, ఇది మహిళా లోకం విజయమన్నారు. మహిళల కేసుల్లో నేరస్తులను కాపాడే గుజరాత్ ప్రభుత్వం వంటి ప్రభుత్వాలకు ఇది కనువిప్పు కావాలని సూచించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు తనిఖీలు : డీఎస్పీ

వనపర్తి రూరల్ : శాంతి భద్రతల పర్యవేక్షణకు తనిఖీలు చేపట్టినట్లు వనపర్తి డీఎస్పీ ఆనంద రెడ్డి తెలిపారు. సోమవారం అడిషనల్ ఎస్పీ రామదాసు తేజ ఆదేశం సార్ వనపర్తి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో నాకాబంది తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తనిఖీలు అన్ని పోలీస్ స్టేషన్లో నందు 23 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందని, 60 వాహనాలు ఎలాంటి పత్రాలు లేని వాటిని సీజ్ చేయడం జరిగిందని , 68 ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్న వాటిని మొత్తం 162 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. 11 త్రిబుల్ రైడింగ్ వాహనాలకు ఫైన్ వేయడం జరిగిందని ,66 ద్విచక్ర వాహనాలకు విత్ అవుట్ హెల్మెట్ ఫైన్ వేయడం జరిగిందని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న ఈ వాహనాలకు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఒరిజినల్ డాక్యుమెంట్లు చూపించి తమ యొక్క వాహనాలను తీసుకువెళ్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నేరాల నిర్మూలన కొరకే ప్రజల రక్షణ ప్రజల భద్రతాభావం కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చే అవకాశం ఉంటుందని ఈ నాకాబంది ద్వారా నేరస్తులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చెట్టపరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఎవరైనా చట్టా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని , వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ సర్టిఫికెట్లు కలిగి ఉండాలని, ఎవరైనా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించి నట్లయితే వెంటనే 100 డయల్ ద్వారా పోలీసులకు తెలుపాలన్నారు ఇలాంటి తనిఖీల ద్వారా నేరాల రేటు తగ్గుతాయని, ప్రజలకు మరింత రక్షణ కల్పించవచ్చునని తెలిపారు.

'అభయహస్తం' దరఖాస్తుల ఎంట్రీ పరిశీలన

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం భాగంగా అభయ హస్తం ద్వారా ఆయా గ్రామాల నుంచి వచ్చిన దరఖాస్తులను ఎంపీడీవో కార్యాలయంలో ఆన్లైన్లో, మీసేవ, సిఎస్సి, సిబ్బంది నమోదు ప్రక్రియను సోమవారం ఎంపీడీవో కథలప్ప పరిశీలించారు. మండలంలో 14 గ్రామపంచాయతీలో 8007 , దరఖాస్తులు 2065 రేషన్ కార్డు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని, ఆ దరఖాస్తులను ఆన్లైన్లో ఎంట్రీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు, ప్రతి దరఖాస్తులు పూర్తి సమాచారంతో ఎంట్రీ చేయాలని, తప్పుగా నమోదు చేయకుండా సరిచూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, కంప్యూటర్ ఆపరేటర్, అమీర్ మీసేవ పాల్గొన్నారు.

ముమ్మరంగా నమోదు ప్రక్రియ

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో తీసుకున్న ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతున్నది. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈ కార్యక్రమం కొనసాగుతున్నది. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని 10 వార్డులలో మొత్తం 4747 దరఖాస్తులు వచ్చినట్లు వాటి ఆన్లైన్ నమోదు ప్రక్రియ కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సోహెల్, చెన్నయ్య డేటా ఆపరేటర్లు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సంకల్పయాత్ర

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో సోమవారం వివేకానంద చౌరస్తాలో వికసిత్ భారత సంకల్పయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ పథకాలపై ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్ ,ఉజ్వల సిలిండర్, పీఎం కిసాన్ తదితర పథకాలపై వివరించి ప్రజలకు ఇట్టి పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ అశ్విని కుమార్, ఆనంద్, సూరి, అంజి, లక్ష్మీనారాయణ, నరసింహ, బాలు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు జాబ్ మేళా

ఆత్మకూరు : ఈ నెల 10వ తేదీన వనపర్తి జిల్లా ప్రభుత్వ ఐటీఐ కాలేజీ , ప్రతం ఎడ్యుకేషన్‌ల ఆధ్వర్యంలో నిరుద్యోగులకు హెూటల్ మేనేజ్మెంట్ ,నర్సింగ్, సోలార్ ఎలక్ట్రిషన్, ఆటోమేటివ్, గ్రాఫిక్ డిజైన్, మొదలగు వాటిలో శిక్షణ ఇచ్చి ఉద్యోగం కల్పించబడునని ప్రతం ఎడ్యుకేషన్ వారు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాబ్ మేళా వేదిక ప్రభుత్వ ఐటీఐ వనపర్తి వైటీసీ బిల్డింగ్ వెనుక రాజపేట, ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, పదో తరగతి ,ఇంటర్ పై చదువు చదివిన వాళ్ల అర్హులు ,18 సంవత్సరాలు దాటిన వారు అర్హులుగా పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు ప్రతమ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ పరిమళ 9346651131కు సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెబ్బేరు : పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామనికి చెందిన తాండూర్ వసంత గౌడు గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్‌సాగర్ మేఘరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తన వంతుగా రూ.5,000లు ఆర్థిక సహాయం అందించారు. గ్రామ సర్పంచ్ ఓనం గోవిందమ్మ రాములు తన వంతు సాయంగా రూ.5000 నగదు అందించారు.

పోలీస్ ప్రజావాణికి నాలుగు ఫిర్యాదులు



వనపర్తిరూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుంచి మొత్తం నాలుగు ఫిర్యాదులు అందాయని అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలిపారు. రెండు భార్యాభర్తల ఫిర్యాదులు, రెండు భూతగాధాల ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని, బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టపాకారం పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

రక్తదానం.. ప్రాణదానంతో సమానం

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- రక్తదానం చేసిన యువకులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - వనపర్తి

రక్తదానం చేయడం ప్రాణదానంతో సమానం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా ఘనపురం, పెద్దమందడి, పెబ్బేరు వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాల్లో యువకులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు. మొదటగా ఖిల్లా ఘనపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనంతరం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి యువకులకు ధృపత్రాన్ని పంపిణీ చేశారు. అక్కడి నుంచి పెబ్బేరు మండల కేంద్రంలో చేరుకున్న ఆయన పెబ్బేరు మండల కేంద్రంలోని ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్త దానం చేసిన యువకులను అభినందించి ధృపత్రాన్ని అందించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన మేఘా రక్తదాన శిబిరాన్ని సందర్శించిన ఆయన రక్తదానం చేసిన యువకులతో కలిసి మాట్లాడారు. రక్తదానం చేయడం ఆరోగ్యానికి మంచిదని, ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడంవల్ల మనిషికి రక్త శుద్ధి జరుగుతోందన్నారు. రక్తదానం చేయడంవల్ల ఎటువంటి ఇబ్బంది లేదని పేర్కొన్నారు. రక్తదానం చేయడం మరొకరి ప్రాణం కాపాడినట్లేనని తన పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రక్తదాన శిబిరం కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కస్తూర్బా విద్యార్థుల మధ్య జన్మదిన వేడుకలు..

ఖిల్లా ఘనపురంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల మధ్యన కేకును కోసి ఎమ్మెల్యే తన జన్మదిన వేడుకలను సోమవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు సతీమణి శారదా రెడ్డి విద్యార్థులకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల సిబ్బందికి బట్టల పంపిణీతోపాటు విద్యార్థులందరికీ బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు.

సీహెచ్ సీలో..

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని సీ హెచ్ సీ (కమ్యూనిటీ హెల్త్ సెంటర్) ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వనపర్తి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాతలకు ధృపత్రాలను అందజేశారు.అనంతరం ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి సతీమణి శారదా రెడ్డి చేతుల మీదుగా వారికి బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.

వెంకటేశ్వరస్వామికి పూజలు..

వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జన్మదిన సందర్భంగా ఘనపూర్ మండలం గట్టిగాడిపల్లి గ్రామంలోవెంకటేశ్వర ఆలయాన్ని సోమవారం దర్శించుకొని స్వామికి ప్రత్యేకత పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా ఆలయంలోని ప్రధాన అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. పలు కార్యక్రమంలో ఆ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. హాస్పిటల్‌లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారులు, మండ్ల దేవన్న నాయుడు, కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని



వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు. సోమవారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీఎంఆర్ యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాద సమ యాల్లో రక్తం సకాలంలో అందక ఎంతో మంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి వారికి రక్తదాతలు ప్రాణాలు నిలిపిన వారవుతారని అన్నారు. తన పుట్టినరోజు సందర్భంగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగ ఉందని అన్నారు. అందుకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, టౌన్ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్‌కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, కౌన్సి లర్ అశ్విని సత్యా నారాయణ, సర్పంచ్ రవీందర్ నాయుడు, కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి, సర్వేష్, బీరం రాజశేఖర్ రెడ్డి, సాయిగౌడ్, రాములు యాదవ్, షకీల్, శివ, సునీల్,రజక నరసింహ, యుగేందర్ రెడ్డి,వెంకట రామణ,డాబా సత్యం,శేషన్న నాయుడు, వినయ్, జహంగీర్, చిట్టిబాబు, సత్యారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, భగవంతు, రాజు,రంగన్న తదితరులు పాల్గొన్నారు.







సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



వనపర్తి : సీఐటీయూ వనపర్తి జిల్లా కమిటీ 2024 క్యాలెండర్‌ను హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీఐటీయూ అఖిల భారత రాష్ట్ర నాయకుల చేతులమీదుగా సోమవారం ఆవిష్కరించారు. 2024 క్యాలెండర్ ను జనవరి 8న సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు హేమలత, ఆలిండియా కోశాధికారి ఎం. సాయిబాబు, సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎస్. వీరయ్య, సిఐ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ పి. జయలక్ష్మి సిఐ టి యు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు , సిఐ టి యు జిల్లా అధ్యక్షులు ఎం.రాజు లు కలిసి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవష్కరణ చేసిన అఖిల భారత, రాష్ట్ర నాయకులకు వనపర్తి జిల్లా కమిటీ ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత అధ్యక్షురాలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఈ క్యాలెండర్ లో మొట్టమొదటి జనవరి పేజీలో గత చరిత్ర అంతా వర్గ పోరాటాల చరిత్ర అని తెలుపటం కారల్ మార్క్స్ సమాజ పరిణామం గురించి చెప్పిన సిద్ధాంతాన్ని వివరించే పద్ధతిలో ఉందన్నారు. అన్ని నెలల్లో కార్మిక వర్గం, కష్టజీవులు, ఉద్యోగులు, రైతులు, తదితర వర్గాలు సామాజిక సమస్యల పైన సామాజిక న్యాయం అంటరానితనానికి వ్యతిరేకంగా ఈ క్యాలెండర్లో పొందుపరిచారని తెలిపారు. నిరుద్యోగ సమస్యను ఎత్తి చూపా రని అందరికీ విద్యా- ఉద్యోగం కావాలని ఈ క్యాలెండర్లో పొందుపరచడం చాలా బాగుందని అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం. బ్రతకనిద్దాం .చదవనిద్దాం ఎదగనిద్దామని ఏప్రిల్ నెలలో పెట్టిన నినాదం అందర్నీ ఆలోచింపజేసేదిగా ఉందని అన్నారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలిచేది నినదించేది కమ్యూనిస్టులు అని ఈ కమ్యూనిస్టుల గురించి రాజకీయాలను అర్థం చేయించేందుకు ఫిబ్రవరి నెలలో లెనిన్ కొటేషన్ను పొందుపరచడం జరిగిందన్నారు. నీవు రాజకీ యాలను పట్టించుకోకపోయినా రాజకీయాలు నీ జీవితాన్ని ప్రభావితం చేసి తీరుతాయని లేనిన్ అన్నారని, దాన్నిన క్యాలెండర్లో పొందుపరచడం చాలా బాగుందని ఈ సందర్భంగా జిల్లా కమిటీ ని అభినందించారు.కార్మిక వర్గాన్ని చైతన్యం చేసేందుకు ఈ క్యాలెండర్ ఉపయోగపడు తుందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, కుల పునాదుల మీద ఒక జాతిని గాని ఒక నీతిని గాని నిర్మించలేమని అంబేద్కర్ చెప్పిన సామాజిక న్యాయ సూత్రాన్ని ఇందులో పొందుపరచడం సామాజిక పోరాటాలు -వర్గ పోరాటాలు వర్ధిల్లాలని రాయడం సంతోషదాయకమన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే , తొలి మహిళా గురువు సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ , కారల్ మార్క్స్, పుచ్చలపల్లి సుందరయ్య, లెనిన్ తదితరుల ఫోటోలు పెట్టి ఈ క్యాలెండర్ సిఐటియు అఖిల భారత, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకుల ఫోటోలతో పాటు జిల్లా కార్మికుల పోరాటాలు, యాడ్స్ కూడా బాగా సేకరించారని అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లాలో పోలీస్ భరోసా కేంద్రంలో మహిళలకు నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నాయని, విటికిగాను దరఖాస్తులు జనవరి 9 నుంచి 23 వరకు దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తులు ఇవ్వాల్సిన స్థలం జిల్లా ఎస్పీ ఆఫీస్ మర్రికుంట లో దరఖాస్తులు ఇవ్వాలని జిల్లా ఎస్పీ రక్షితకే మూర్తి సోమవారం ఒక ప్రకటన తెలిపారు. లీగల్ సపోర్ట్ పోస్టుకు అర్హత ఎల్.ఎల్.బి లేదా ఎల్ ఎల్ యం అర్హతతో పాటు 24 నెలల వర్క్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని ,10 కేసులలో విట్నెస్లను బ్రీఫింగ్ చేసిన ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, వయస్సు 25 సంవత్సరాల కన్నా తక్కువ, 40 సంవత్సరాల కన్నా ఎక్కువ ఉండరాదని, పారితోషకం రూ.22,000 ఉంటుందని తెలిపారు. సపోర్టు పోస్టుకు అర్హత పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్ సోషల్ వర్క్, చైల్డ్ డెవలప్మెంట్, సైకాలజీ. పోస్ట్ గ్రాడ్యుయేట్ తో పాటు 12 నెలల వర్క్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని వయస్సు అప్లికేషన్ పెట్టే సమయానికి 25 సంవత్సరాల కన్నా తక్కువగా, 35 సంవత్సరాల కన్నా ఎక్కువగా ఉండరాదని, గౌరవ వేతనంరూ. రూ.20000గా ఉంటుందని ,1 రిసెప్షన్ పోస్ట్ ఒకటికి డిగ్రీ అర్హతతో పాటు కంప్యూటర్ నాలెడ్జ్ కలిగి ఉంచి ఈ ఆర్ పీ ర్యాలీలో పరిజ్ఞానం కలిగి ఉండాలని, దీంట్లో 24 నెలల వర్క్ ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని అప్లికేషన్ పెట్టే సమయానికి 20 సంవత్సరాల కన్నా తక్కువ వయసు ఉండరాదని 30 సంవత్సరాల కన్నా ఎక్కువ వయసు ఉండరాదని గౌరవ వేతనం 15000 గా ఉంటుందని తెలిపారు.

ఇంటర్ విద్యార్థులకు మెగా జాబ్ డ్రైవ్

- జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి జాకీర్ హుస్సేన్

వనపర్తి : హెచ్ సీ ఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న TECH-BEE కార్యక్రమం కోసం 2022-2023 - 2024 విద్యా సంవత్సరంలో ఎంపీసీ / ఎం ఈ సీ ఇంటర్ చదువుతున్నా, పూర్తి చెసినా మార్క్స్ మొత్తం 75 శాతం, మాథ్స్ 60 శాతం మార్కులు ఉన్న విద్యార్థులకు ఈ నెల 11వ తేదీన వనపర్తి ఉర్దూ మీడియం ప్రభుత్వం కాలేజ్ (రాజీవ్ చౌక్) లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి జాకీర్ హుస్సేన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు పదో తరగతి మెమో, ఆధార్ కార్డ్ జిరాక్స్, ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్ తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 8317638406 లో సంప్రదించాలని సూచించారు.

బడి ఈడు పిల్లలు పనుల్లో ఉంటే కేసులే

- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- ఆపరేషన్ స్మైల్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశం

వనపర్తి : బడి ఈడు పిల్లలను పాఠశాలకు కాకుండా ఇతర పనులు చేయిస్తున్నట్లు దృష్టికి వస్తె వెంటనే కేసులు బుక్ చేసి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం వనపర్తి ఐ .డి. ఒ.సి. సమావేశ హాల్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ స్మైల్ జిల్లా స్థాయి సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యనభ్యసించాల్సిన కొందరు చిన్నారులు పనుల్లో నిమగ్నమై కూలీలుగా మారటం ఏమాత్రం క్షమార్హం కాదన్నారు. ఎక్కడైనా పిల్లలను హెూటళ్ళు, చిన్న పరిశ్రమలు, లేదా పత్తి చేలల్లో పనిచేస్తున్నట్లు గమనిస్తే సంబంధిత యాజమానుల పై కేసులు బుక్ చేసి యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. దీని కొరకు ఆపరేషన్ స్మైల్ అనే కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసులు, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి బల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలించాలని ఆదేశించారు. 2014 లో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనీ సంవత్సరం ఒక సారి ఆపరేషన్ స్మైల్ మరోసారి ఆపరేషన్ ముష్కాన్ అనే కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులను పనుల నుండి విముక్తి కల్పించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు కొంత మంది చిన్నారులకు విముక్తి కల్పించి వారిని ఆశ్రమ పాఠశాలలు, ఇతర విద్యాలయాల్లో చేర్పించడం జరిగింది. ఈనెల ఒకటవ తేదీ నుండి 31వ తేదీ వరకు ఆపరేషన్ స్మైల్ -%ఠ% కార్యక్రమం చేపట్టనుంది. ఈ సందర్భంగా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. వాటి అమలుకు అధికార యంత్రంగం చిత్తశుద్ధితో పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. 18ఏళ్లలోపు బాల బాలికలతో వెట్టిచాకిరి, బలవంతంగా భిక్షాటన చేయించడం, కిరణం షాపులో, మెకానిక్ షాపులో ఇటుక బట్టీలలో పని చేసే పిల్లలు, వీధి బాలలు, తప్పిపోయిన పిల్లల ను రక్షించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడం విద్యా సంస్థల్లో పెట్టించడం జరగాలన్నారు. ఎవరైనా రక్షణ, సంరక్షణ అవసరం ఉన్న పిల్లలు, చట్టంతో విభేదించిన పిల్లలు ఉంటే 1098 నెంబర్ కి కాల్ చేసి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్, అడిషనల్ సుపెరింటెండ్ ఆఫ్ పోలీస్ రామదాసు తేజావత్, ఆర్ డి ఓ పద్మావతి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి- రామ మహేశ్వర రెడ్డి, సాంఘిక సంక్షేమ అధికారి నుశీత, డి.పి. ఓ సురేష్, సి డబ్ల్యూ సి చైర్పర్సన్ అలివేలమ్మ, మెంబెర్స్ నళిని, వనజ, విష్ణు, విజయ్, ఏ ఎల్ ఓ వేణుగోపాల్, ఏ హెచ్ టి యు ఎస్ ఐ అంజాద్, డీసీపీఓ రాంబాబు , సిబ్బంది, ఆర్ డి ఎస్ చిన్నమ్మ థామస్ ఇతర సిబ్బంది, చైల్డ్ లైన్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జనవరి 09, 2024 | www.navatelangana.com

కేవీఎన్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి



నవతెలంగాణ - వంగూరు

ఎన్నో సంవత్సరాల నుండి పోరాటం జలసాధన కమిటీలో ప్రత్యేక పాత్ర పోషించిన కెవిఎన్ రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే చట్టసభలో గలం విప్పుతాడని ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షులు అనిల్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వారా రైతులకు ఎన్నో వేల ఎకరాలకు ప్రస్తుతం సాగునీరు అందుతుంది అంటే కేవీయన్ రెడ్డి నిరాహార దీక్ష చేసి ముందుకు వచ్చినటువంటి కెవిన్ రెడ్డికి ఘనత దక్కాలని చెప్పాలని అన్నారు. ఇటువంటి పోరాటాల ఫలితంగా ప్రజలకి సేవ చేయుటకు తన జీవితాన్ని అంకితం చేయడానికి ముందుకు వచ్చినటువంటి కేవీయన్ రెడ్డికి కల్వకుర్తి ఎమ్మెల్సీ కట్ట పెట్టాలని ఆయన కోరారు.

కేంద్ర ఆహార సంస్థకు బియ్యాన్ని ఇప్పించేందుకు చర్యలు

- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్
- సివిల్ సప్లై అధికారులను ఆదేశం



నవతెలంగాణ- వనపర్తి/ కందనూలు

జిల్లాలోని రైస్ మిల్లులు వారి రోజువారీ మిల్లింగ్ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి కేంద్ర ఆహార సంస్థకు ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సివిల్ సప్లై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సి.యం.ఆర్ ధాన్యం సేకరణ, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన ద్వారా స్వీకరించిన అభయ హస్తం దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో వనపర్తి కలెక్టర్ తేజస్ పాల్గొన్నారు. రైస్ మిల్లర్లు ధాన్యం తీసుకొని మిల్లింగ్ చేయకుండా ఎఫ్.సి. ఐ కి ఇవ్వాల్సిన ధాన్యం ఇవ్వకపోవడం వల్ల రాష్టానికి ఆర్థిక ఇబ్బందులూ వస్తున్నాయని, జనవరి 31 లోగా ఆయా జిల్లాల వారీగా ఇవ్వాల్సిన బియ్యాన్ని ఎఫ్.సి. ఐ కి అందించే విధంగా రోజువారీ కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కలెక్టర్లను ఆదేశించారు. ఎక్కడైనా పి డి . యఫ్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిల్లర్లు వారి సామర్థ్యం మేరకు మిల్లు ఆడించి యుద్ధప్రాతిపదికన ఎఫ్.సి. ఐ. సివిల్ సప్లై కు బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సివిల్ సప్లై అధికారులను ఆదేశిస్తూ రైస్ మిల్లులు తమ సామర్థ్యం మేరకు మిల్లింగ్ చేసి ఏరోజుకు ఆరోజు ఎఫ్.సి.ఐ . కి బియ్యం పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసే మిల్లుల పై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజాపాలన ద్వారా సేకరించిన అభయ హస్తం దరఖాస్తులను డిజిటల్ లైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువులోగా అన్ని దరఖాస్తులు ఆన్లైన్ లో అప్లోడ్ చేసే ప్రక్రియ పూర్తి అవుతుందని తెలియజేశారు. హైదరాబాద్ నుండి సివిల్ సప్లై కమిషనర్ చౌహాన్, ఇతర కార్యదర్శులు పాల్గొనగా జిల్లా నుండి అదనపు కలెక్టర్ కే. సీతారామ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, డి.యం. బాలరాజ్, ,జిల్లా నుండి అదనపు కలెక్టర్ యస్. తిరుపతి రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి కొండల్ రావు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ- కందనూలు

ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ధరణీ లో 20 ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు. విద్యాశాఖ కు 02, పంచాయతీ రాజ్ శాఖ కు ఒకటి చొప్పున ధరఖాస్తులు వచ్చాయని ఆయా శాఖధికారులు వంటనే సమస్యలను విశ్లేషించడానికి కృషి చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు సమర్పించే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఫిర్యాదులను పెండింగ్లో ఉంచవద్దని ,ఇదే విషయాన్ని మండల, గ్రామస్థాయిలో ఉన్న అధికారులకు సైతం తెలియజేసి అక్కడికక్కడే ప్రజల ఫిర్యాదులను పరిష్కరించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీనివల్ల ఫిర్యాదుదారులకు వారి సమస్య తక్షణమే పరిష్కారం కావడం వల్ల మేలు జరుగుతుందని ఆయన అన్నారు.ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన సమస్యలు, ఉద్యోగం, ఉపాధి ,పెన్షన్ మంజూరు తదిత అంశాలపై ఎక్కువగా ఫిర్యాదులు వచ్చాయి. రెవిన్యూ అధనపు కలెక్టర్ కె. సీతారామ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డి ఆర్ డి ఓ నర్సింగ్ రావుడిడబ్లూఓ అధికారిణి వెంకట లక్ష్మీ, జిల్లా ఎస్సీ, బీసీ వెల్ఫేర్ అధికారులు రాం లాల్, శ్రీధర్, అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

క్యాంపు కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

పట్టణంలో ఉన్న క్యాంపు కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో గతంలో ఒకటి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఉన్నప్పటికీ నిర్వహణ లోపం వల్ల కార్యాలయం శిథిలావస్థకు చేరింది. దీంతో మరోసారి మరమ్మత్తులు చేపట్టిన అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న క్యాంపు కార్యాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. పార్టీ ముఖ్య నాయకులు అందుబాటులో ఉండి ప్రజలకు ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో నా వెంట ఉండి నా విజయం కోసం పనిచేసిన ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన ప్రకటించారు. క్యాంపు కార్యాలయం ఉన్నది ప్రజల అవసరాలు తీర్చడానికి ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జడ్పిటిసి భరత్ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చింతల రమణారెడ్డి, షానవాజ్ ఖాన్, సర్పంచ్ లు రాజేష్ రెడ్డి, పాండురంగారెడ్డి, జిల్లెల్ల రాములు, కౌన్సిలర్ గోరెటి శ్రీనివాసులు, నాయకులు సతీష్ కుమార్, చిన్న రాంరెడ్డి, మిరియాల శ్రీనివాసరెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన 'నవతెలంగాణ'





నవతెలంగాణ- కల్వకుర్తి

నవతెలంగాణ దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారానికి చేస్తున్న కృషి అభినందనీయమని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా పత్రికలలో రాసి పాలకుల దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నవ తెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ను జడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, స్థానిక జెడ్పిటిసి భరత్ ప్రసాద్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ తదితరులతో కలిసి సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా వాస్తవా వార్తలను రాసి ప్రజల పక్షాన నిలబడ్డ పత్రిక నవ తెలంగాణ అని అయన కొనియాడారు. ప్రజల పక్షాన నిలబడ్డ పత్రికలకు ప్రతి ఒక్కరు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రాజేష్ రెడ్డి, పాండురంగారెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ కుమార్, మాజీ ఎంపీటీసీ రామకృష్ణ, పడకంటి వెంకటేష్, నవతెలంగాణ సిబ్బంది శ్రీనివాసులు, నిరంజన్, రవీందర్ తదితరులు పాల్గొన్నార

వెల్దండ : సమాజంలో జరుగుతున్న వాస్తవాలను నిష్పక్షపాత గా వార్తల రూపంలో రాస్తున్న నవ తెలంగాణ పత్రిక ఆదర్శంగా నిలుస్తుందని వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ , జీయగుడా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలో నవ తెలంగాణ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరిచారు. ఈ సందర్భంగా వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్ , జీయగుడా యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను వేలెత్తి చూపుతూ పరిష్కారం దిశగా కథనాలు రాస్తున్న ఏకైక పత్రిక నవ తెలంగాణ అని వారు కొనియాడారు. ప్రత్యేక కథనాలతో ప్రజలను చైతన్య పరుస్తూ అభివృద్ధికి నవతెలంగాణ పత్రిక ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ నాయక్, రమేష్ యాదవ్, రాజు యాదవ్ , నగేశ్ , రాం కోటి, శ్రీను యాదవ్ , మహేష్ యాదవ్, గోప్య నాయక్ , మల్లేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

చెకుముకి సైన్స్ సంబు రాలను విజయవంతం చేయండి"



నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా, ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాల వాల్ పోస్టర్లను జిల్లా విద్యాధికారి గోవిందరాజులు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెకుముకి సైన్స్ సంబురాలు విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడానికి సైన్సులో ప్రావీణ్యతను పెంచడానికి, విద్యార్థులో సృజనాత్మకత శక్తిని వెలికితీయడానికీ,శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడానికీ ప్రకృతి పరిశీలన శక్తిని పెంపొందించడానికీ సైన్స్ పై అధ్యయనాన్ని ప్రోత్సహించడానికీ.. శాస్త్రవేత్తలుగా ఎదగడానికీ.. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికీ.. ఈ సైన్స్ సంబరాలను తెలంగాణ ప్రభుత్వం "సమగ్ర శిక్ష" విభాగం కూడా చేయూతనిచ్చి ప్రోత్సహిస్తున్నది. కాబట్టి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల లోని 8, 9మరియు 10వ, తరగతుల ఆంగ్ల- తెలుగు మాధ్యమంలోని విద్యార్థులు అందరూ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2024 ను రాయవలసిందిగా జిల్లా విద్యాధికారి గోవిం దరాజులు అన్ని పాఠశాలల యాజ మాన్యాలను ఆదేశించడం జరిగింది కాబట్టి అందరూ ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్సు "చెకుముకి సైన్స్ సంబ రాల్లో"పాల్గొని విద్యార్థులను సైన్స్ టాలెంట్ టెస్ట్ ను రాయించ వలసిందిగా ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లాలోని కల్వకుర్తి అచ్చంపేట కొల్లాపూర్ నాగర్ కర్నూల్ లోని జిల్లా కమిటీ సభ్యులు మరియు అధికారులు పాల్గొని చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో సైన్స్ అధికారి కృష్ణారెడ్డి. జిల్లా నాయకులు తిరుపతయ్య,వెంకటయ్య, రామకృష్ణ , పర్వతాలు,చంద్రశేఖర్,జహీర్, కొల్లాపూర్ బాధ్యులు, మహమూద్, నెహ్రూ ప్రసాద్ జిల్లా అధ్యక్షులు పర్వతాలు పాల్గొని చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రభుత్వ పథకాలు నిజమైన పేదలకే అందాలి..

- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే కసిరెడ్డి



నవ తెలంగాణ -కల్వకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిజమైన పేద ప్రజలకే దక్కాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన వివిధ గ్రామాల లబ్ధిదారులకు సోమవారం జెడ్పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, జడ్పిటిసి భరత్ ప్రసాద్ లతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు లబ్ధి చేయడానికి ఆరోగ్యానికి పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకాలతో నిజమైన పేదలకు లాభం జరుగుతుందని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసి తీరుతానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో పురోగతి సాధిస్తుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అధికారులు గతంలో మాదిరిగా కాకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలు నిజమైన పేద ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఆనందకుమార్, చింతల రమణారెడ్డి, సర్పంచ్ లు రాజేష్ రెడ్డి, పాండురంగారెడ్డి, జూపల్లి వెంకటయ్య యాదవ్, శానవాజ్ ఖాన్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని విత్తనాల క్రిమి సంహారక మందులు ఎరువుల దుకాణాల యజమానులకు ఏడీఏ రమేష్ బాబు సూచించారు. మండల కేంద్రంలోని మణికంఠ ఏజెన్సీస్ దుకాణాన్ని సోమవారం మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను పరిశీలించి దుకాణ యజమానికి పలు సూచనలు సలహాలు చేశారు. పిఓ ఎస్ మిషన్ ద్వారానే ఎరువుల అమ్మకాలు జరగాలన్నారు. అమ్మకాలకు సంబంధించి నిలువ ఉన్న ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎరువులు మందులు విత్తనాలు రైతుకు అమ్మితే రసీదు తప్పనిసరి ఇవాళ అన్నారు. వ్యవసాయ శాఖకు సంబంధించిన సూచనలు పాటిస్తూ అమ్మకాలు జరపాలన్నారు.

తెలంగాణ అథ్లెటిక్స్ లో వ్యాయామ ఉపాధ్యాయుడి ప్రతిభ

నవతెలంగాణ - తెలకపల్లి



మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ తెలంగాణ అథ్లెటిక్స్ లో మండల కేంద్రంలోని కేకే రెడ్డి పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు ఏం శివశంకర్ రాష్ట్ర స్థాయిలో 5000 మీటర్ల పరుగు పందెంలో అత్యంత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని,800 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం కైవసం చేసుకొని బంగారు పథకాన్ని త్రిబుల్ జంప్ లో ప్రథమ స్థానం పొంది బంగారు పథకాన్ని, అదేవిధంగా లాంగ్ జంప్ లో రజత పథకాన్ని సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కె లక్ష్మారెడ్డి సలహాదారులు కే రఘురాం రెడ్డి సోమవారం తెలిపారు. మూడు బంగారు పతకాలను సాధించిన శివకుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ సలహాదారులు ప్రిన్సిపల్ ప్రభాకర్ ఉపాధ్యాయులు పాషా కిషోర్ కార్తీక్ మండల ప్రజలు ప్రజా ప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దకొత్తపల్లి మండల ప్రజలకు, అధికారులకు కృతజ్ఞతల

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకురాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా గత నెల 28/12/2023 నుండి ఈనెల 06/01/2024 వరకు చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాని పెద్ద ఎత్తున విజయవంతం అయిందని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో చేపట్టి విజయవంతం చేసినందుకు ఆరు గ్యారెంటీ పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నందుకు, దీనికి అన్నివేళలా సహకరించిన అధికారులకు, జెడ్పిటిసి లకు, ఎంపీటీసీ లకు, సర్పంచులకు, వార్డు సభ్యులకు మరియు ఎప్పటి వార్తలు అప్పుడు రాసిన అందరికీ తెలియజేసిన పాత్రికేయులకు పెద్దకొత్తపల్లి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్పీ ప్రజావాణిలో 09 ఫిర్యాదులు

నవ తెలంగాణ- కందనూలు

ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 09 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల భూతగాదా గురించి ఫిర్యాదు - 06,తగు చర్యల గురించి -03. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి: ఎన్‌పిఆర్ డీ

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తరపున ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్, జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ వినతి పత్రం సమర్పించారు. సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ సంఖ్యను మూడు నెలలకు ఒకేసారి కోటాను విడుదల చేయాలని , నియోజకవర్గం కేంద్రాల్లో సదరం సర్టిఫికెట్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు.2016 వికలాంగుల రక్షణ చట్టం అమలుకు చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న అంశాలను ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతమ్, ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ వికలాంగులు పాండురంగ శర్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం,టీఎస్పీఎస్సీ కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలి

- డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ కందనూలు

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి,అక్రమాలు టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కుంభకోణాలపై సీబీఐ విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాగర్ కర్నూల్ లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమీక్షా సమావేశంలో పాల్గొని మీడియాతో మాట్లాడారు.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడంలో వేల కోట్లకు టెండర్లు దక్కించుకొని,నాసిరకంగా పనులు చేసిన కన్స్ట్రక్షన్ కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ లో జరిగిన కుంభకోణంపై దర్యాప్తు జరపాలని అన్నారు. . బీఎస్పీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుంటామన్న ఆయన వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు

కొత్రలో చోరీకి పాల్పడిన దుండగులను పట్టుకోవాలి..

నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొత్ర గ్రామంలో 16 ఇండ్లలో ఏకకాలంలో జరిగిన చోరీకు పాల్పడిన దుండగులను వెంటనే పట్టుకోవాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం చోరికి గురైన గురైన బాధిత కుటుంబాలను ఆచారి పరామర్శించి ఓదార్చారు.చోరీ జరిగిన ప్రతి ఇంటికి వెళ్లి వారి ఇండ్లలో చోరీకి గురైన నగదు , బంగారం , వెండి తదితర వస్తువుల వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వ స్పందించి వెంటనే కేసు దర్యాప్తు వేగవంతం చేసి దుండగులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. సూరి వల్ల తమ ఆస్తులు పోగొట్టుకున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా నష్టపరిహారం చెల్లించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వేడుకున్నారు. ఆయన వెంట బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి శేఖర్ రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు జిలూరు బాలస్వామి , మాజీ ఎంపీటీసీ జంగయ్య యాదవ్, బండేల రామచంద్రారెడ్డి , నాయకులు మట్ట పరమేష్ గౌడ్, విష్ణు గౌడ్ , కొత్ర గ్రామవార్డు సభ్యులు సిద్ధూ , శ్రీను , తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సు, ట్రైల్ ఆటో ఢీ భార్యాభర్తల మృతి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఎదురు ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు,ట్రైల్ ఆటో ఢీకొనగా అక్కడికక్కడే భార్యాభర్తలు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి మండల కేంద్రంలోని ఆవిళ్ళ బావి దగ్గర సోమవారం చోటుచేసుకుంది.ఎస్సై రాజు చెప్పిన వరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని చంద్రకల్ గ్రామానికి చెందిన హుస్సేన్ (45), హసీనా (42) అనే భార్యాభర్తలు పాత సామాన్లు కొనుక్కొని బ్రతికితుండేవరని సోమవారం పెద్దకొత్తపల్లిలో బేరం చేసుకుని ట్రైల్ ఆటో చంద్రకల్ వెళుతుండగా వావిళ్ళ బావి దగ్గర హైదరాబాదు నుంచి కొల్లాపూర్ వెళుతున్న హైదరాబాద్ హెచ్స్2 బస్సు ఢీకొనగా భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై రాజు తెలిపారు. విషయం తెలిసిన ఎస్సై రాజు సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టారు. మృతుడు హుస్సేన్ తల్లి మహబూబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.

ఏఐటీయూసీ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

తిమ్మాజీపేట మండల కేంద్రంలో కార్మికులు సోమవారం ఏఐటియుసి డైరీని ఆవిష్కరించారు. మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాంలో పనిచేస్తున్న కార్మిక నాయకులు ఏఐటీయూసీ నూతన సంవత్సర డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షాన అండగా ఉండి కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు మధు కే కృష్ణ బింగి రవి దానం కృష్ణ నాగయ్య గురువయ్య రమేష్ మల్లేష్ తదితరులు ఉన్నారు. తదితరులు పాల్గొన్నారు.

మృతని కుటుంబాన్ని పరామర్శా

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



మండల కేంద్రానికి చెందిన పెబ్బేటి రామస్వామి తండ్రి పెబ్బేటి లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ గత ఎనిమిది రోజుల క్రితం మృతి చెందాడు. మృతుడు లక్ష్మయ్య దినాలకు మండల మత్స్యకారుల సంఘం నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల్ ఎక్స్ వైస్ ఎంపీపీ బయ్య వెంకటస్వామి, మరియు చెన్నపురావుపల్లి మాజీ సర్పంచ్ చంది వెంకటస్వామి, వీరితోపాటు మత్స్యకారుల సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, AT;KALWAKURTHY
O.S.No.391 of 2022

Between:
Potharla Thirpathaiah ...**Plaintiff**
And
Sintho P John and others ...**Defendants**

To,
Sintho P.John S/o P John,Age: 40 years,Occ;private Employee R/o H.No.12-134/1E,Vidhyanagar Colony,Kalwakurthy Town and Mandal Nagarkurnool district

WHEREAS,the above named plaintiff has filed the above suit aginst you and others for specific performance of condent herespent the suit schedule land.The said suit stands posted to on 22-01-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10-30 A.M.on the said date in person or through advocate. otherwise the matter will be decided ex-parte on the materinl available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for Petitioner/Plaintiff
A.Venkateshwar Rao
B.Sc.,B.L.
1-71/A,Near S.B.I
Kalwakurthy-509324
Cell-9440867579

IN THE COURT OF JUNIOR CIVIL JUDGE, AT;KALWAKURTHY
I.A.No.1153 of 2022
in
O.S.No.391 of 2022

Between:
Potharla Thirpathaiah ...**Petitioner/Plaintiff**
And
Sintho P John and others ...**Respondents/Defendants**

To,
Sintho P.John S/o P John,Age: 40 years,Occ;private Employee R/o H.No.12-134/1E,Vidhyanagar Colony,Kalwakurthy Town and Mandal Nagarkurnool district

WHEREAS,the above named petitioner/plaintiff has filed the above petition aginst you and others for inteim injunction order the suit schedule land.The said suit stands posted to on 22-01-2024 for your appearance and your are hereby directed to appear before the above court by 10-30 A.M.on the said date in person or through advocate. otherwise the matter will be decided ex-parte on the materinl available on records.

"BY ORDER OF THE COURT"
Counsel for Petitioner/Plaintiff
A.Venkateshwar Rao
B.Sc.,B.L.
1-71/A,Near S.B.I
Kalwakurthy-509324
Cell-9440867579

సత్యనారాయణరెడ్డిని పరామర్శించిన సీఎం



ధరూరు : ధరూర్ మండలం మాజీ పీఏసీఎస్ చైర్మన్ గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్న రిటైర్డ్ వీఆర్వో , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల సత్యనారాయణ రెడ్డి ఆరోగ్య సమస్యలతో ఆదివారం ఉదయం యశోద హాస్పిటల్ హైదరాబాద్‌లో చేరారు. .ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యెనుముల రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం బండ్ల సత్యనారాయణ రెడ్డిని పరామర్శించి వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తర్వాత వైద్య సిబ్బందికి వారికి తగిన వైద్యం అందిం చాలని ఆదేశించారు. వారి వెంబడి కుటుంబసభ్యులు బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి , బండ్ల రాజ శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బోరు మోటార్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలంలోని బండగొండ గ్రామంలో మల్లయ్య గుడికి వచ్చే భక్తులకు మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నారని నీటి వసతి కల్పించాలని మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ని గ్రామస్తులు కోరడంతో తన సొంత డబ్బులతో బోరు వేయించారు. సోమవారం నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి బోరు మోటారు ప్రారంభించారు.సామజిక సేవ కార్యక్రమాల ద్వారా నియోజకవర్గంలో ప్రజల అవసరాలను తీర్చుతున్న కుంభం శివకుమార్ రెడ్డి అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమాన్నారు.తాను సైతం వారితో కలసి సామజిక సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకొని నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, బండగొండ రాంచందర్,అఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డి,అంజిరెడ్డి పాల్గొన్నారు.

ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ. ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ.డీ.ఓ.సీ సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని , వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వారీగా వచ్చే ప్రధాన సమస్యల దరఖాస్తులను తగ్గించాలని ఆదేశించారు. ధరణి, భూ సంబంధిత సమస్యలపై , విద్యశాఖ 8, వికలాంగులు, వితంతువులు 3 , వృద్ధాప్య పింఛన్ల 6, వివిధ శాఖ లకు సంబంధించి మొత్తం 165 ప్రజా ఫిర్యాదులు అందాయని , వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు నిషితంగా పరిశీలన చేసి వారం లోపు పూర్తి చేయాలనీ, ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సోమవారం జిల్లా అధికారులు అందరూ ఉదయం 10.30 గంటలకు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరు కావాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈశ్రమ్ పోర్టల్ ద్వారా అసంఘటిత కార్మికుల పేర్ల నమోదు : కలెక్టర్

నారాయణపేటటౌన్ : అసంఘటిత రంగాలలో పని చేయుచున్న కార్మికులకు కేంద్ర కార్మిక ఉపాధి శాఖ ఆధ్వరంలో ఈశ్రమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి సీఎస్‌ఈ సెంటర్లో పోర్టల్ తయారు చేయడం జరిగిందని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. తేదీ 26-1-2021 నుంచి ఇప్పటివరకు 71,086 అసం ఘిటిత కార్మికులు వారి పేర్లు నమోదు చేసుకున్నారని, అందుకు కేంద్ర ప్రభుత్వ కార్మిక, ఉపాధి కేంద్రం వారు ఎక్స్ గ్రేషియా మంజూరు చేసేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యూజర్ ఐడి పాస్వర్డ్ తయారు చేయడం జరిగిందని, అందుకుగాను ఈశ్రమ్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసంఘటిత కార్మికులందరూ తేదీ. 31మార్చి 2022 కంటే ముందు పేర్లను నమోదు చేసుకున్న వారే అర్హులని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అర్హులైన అసంఘటిత కార్మికులు నమోదు చేసుకోబడిన వారు తేదీ. 23 ఫిబ్రవరి 2024 లోపు దరఖాస్తులను సంబంధిత కార్మిక శాఖ కార్యాలయం నందు సమర్పించి రసీదు పొందాలని సూచి ంచారు. ఆ దరఖాస్తులను తదుపరి మంజూరు కోసం జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని జిల్లా కార్మిక శాఖ అధికారి రాజ్ కుమార్ తెలిపారు.ఈ అవకాశాన్ని నారాయణపేట జిల్లాలోని అందరూ ఈశ్రమ్ ద్వారా సద్వినియోగం చేసుకోగలరని కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు.

బహుమతుల ప్రదానం



గట్టు :వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో మండలంలోని మాచర్ల గ్రామంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఉత్సవాల సందర్భంగా సోమవారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో కర్ణాటక, తమిళనాడు , తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుంచి మొత్తం 32 జట్లు పాల్గొనగా ఫైనల్లో కర్ణాటక టీం , మంత్రాలయం జట్లు తలపడ్డాయి. అందులో మంత్రాలయం జట్టు విజేతగా, రన్నర్ గా కర్ణాటక జట్టు, మూడో బహుమతిగా అచ్చంపేటజట్టు నాలుగో బహుమతి నిలిచాయి వీరికి మొదటి బహుమతి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ సిద్ధిరామప్ప రూ.40 వేలు అందజేశారు. రెండో బహుమతిగా రూ.20వేలు మహబూబ్‌నగర్ వాలీబాల్ అసోసియేషన్ బండారి శాంతికుమార్ అందజేశారు . మూడో బహుమతి టీఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ రూ.15 వేల రూపాయలు నాలుగో బహుమతి గట్టు మండలం మైనార్టీ అధ్యక్షుడు అలీ ఆరువేలు అందజేశారు . వీరికి సీల్డ్ దాతలు ఒకటి, రెండు, మూడు, నాలుగు జై నడిగడ్డ యువత వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలోని బీఆర్ఎస్ నాయకులు, గ్రామ యువకులు ఆర్గనైజర్స్ , వారు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చేతిపంప్‌లకు మరమ్మతులు

ఊట్కూర్ : మండలంలోని చిన్నపొర్ల గ్రామంలోని 2వ, 10వ వార్డులలో చేతి పంపులకు మరమ్మతులు చేయించడం జరిగిందని స్థానిక సర్పంచ్ మాలి పటేల్ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామంలో నీటి ఎద్దడి నివారణ కోసం తన వద్ద కృషి చేయడం జరుగుతుందని అన్నారు.

పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఊట్కూర్ : పీఆర్టీయూటీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్క రించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి ,సర్పంచ్‌ల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సూర్య ప్రకాష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ పీఆర్టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మన మండలాన్ని విద్యారంగంలో ముందు వరుసలో ఉంచి, విద్యలో జిల్లాలోనే అగ్రస్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం పీఆర్టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పరితపించే ఏకైక సంఘం పీఆర్టీయూటీఎస్ అన్నారు. గతంలో మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన పదోన్నతులు, బదిలీలు, 317 జీ. ఓ వంటి సమస్యల పైన సామరస్యంగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, మండల అధ్యక్షులు కె శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్, నాయకులు, అబ్దుల్ గఫార్, సత్యపాల్, విజయ్ కుమార్, ఆనంద్, సురేష్, గోవర్ధన్, సునంద, శ్రీవిద్య, భ్రమరాంబ, శశిరేఖ, ఫజల్, సలాం తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తుల కంప్యూటరీకరణలో వేగం పెంచాలి

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా లలో ప్రజా పాలన సందర్భంగా స్వీకరించిన దరఖాస్తులను వేగంగా కంప్యూటరీకరణ చేపట్టాలని, సీఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ లకు ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ డా.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌర సరాఫరాల శాఖ అధికారులతో ప్రజా పాలన దరఖాస్తుల కంప్యూటరీకరణ, కష్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) వానాకాలం , యాసంగి,పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన ముఖ్య కార్యదర్శి శాంత కుమారి, ప్రధాన కార్యదర్శి, పౌర సరఫరాల కమిషనర్ డిఎస్ చౌహన్,లు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వానాకాలం, యాసంగి 22-23, మిల్లర్లు వారికి కేటాయించిన రోజు వారి లక్ష్యాలను మిల్లింగ్ కెపాసిటీ ప్రకారం, డైలీ టార్గెట్ పూర్తి చేయుటకు జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన (6) గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కంప్యూటరికరీణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు, ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బీ. ఎం . సంతోష్ సంబంధిత అధికారులతో సీఎంఆర్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. దరఖాస్తుల కంప్యూటరీకరణలో వేగం పెంచాలని, మంత్రి సూచనల మేరకు జిల్లాలో ఎలాంటి జాప్యం లేకుండా సీఎంఆర్ డెలివరీ టార్గెట్ పూర్తి చేయుటకు వెంటవెంటనే చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా లో పెండింగ్ ఉన్న ప్యాడి ఏ మిల్లు లో ఎంత పెండింగ్ ఉంది పూర్తి వివరాలు ఇవ్వాలని, మిల్లు వారీగా లక్ష్యాలు పూర్తి చేయు వరకు సంబంధిత మిల్లులను ప్రతి రోజు తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) అపుర్వ్ చౌహాన్, చీర్ల శ్రీనివాస్ రెవెన్యూ), డీసీఎస్ఓ రేవతి,, డిఎం సివిల్ సప్లై విమల.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులకు కూలీలు వచ్చేటట్లు చూడాలి

- ప్రజా ప్రతినిధులను కోరిన అధికారులు
- మండల సర్వసభ్య సమావేశం



ఊట్కూర్ : ఉపాధి పనులు కల్పిస్తాము కూలీలు ఎక్కువ శాతం ఉపాధి పనికి వచ్చేటట్లు చూడాలని ప్రజాప్రతినిధులకు ఎంపీడీవో రమేష్ కుమార్ టెక్నికల్ అసిస్టెంట్ గోపాల్ కోరారు సోమవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి పనులు చేసే విధానంపై వివరించారు. నర్సరీ పని విధానంపై వివరించారు. దీనికి ముందు ఆయాశాఖల అధికారులు తమ నివేదికలను సభా సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ నివేదికలో ఉన్న అంశాలు మాట్లాడుతుండగా చిన్నపొర్ల ఎంపీటీసీ రవి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చిన్నపొర్ల గ్రామంలో మైనార్టీ ఎస్సీ, వాడలలో విద్యుత్ లైన్ వైరు ఏర్పాటు చేయలేదని సభా దృష్టికి తీసుకుని వచ్చారు. విద్యుత్ ఏఈ ఎవరూ.. ఇంతవరకు తెలియదని సభలో ఉన్న ప్రజాప్రతినిధులు సూర్య ప్రకాష్ రెడ్డి కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహమాన్ తోపాటు తదితరులు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ కార్యాలయంలో ఎప్పుడు ఫోన్ చేసిన ఎవరూ కూడా ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని విద్యుత్ లైన్‌మెన్ ఫోన్ చేసిన ఫలితం లేదని పేర్కొన్నారు. ఇందుకు విద్యుత్ శాఖ ఏఈ స్పందిస్తూ మాట్లాడుతూ లైన్‌మెన్ ఎవరూ ఫోన్ లిఫ్ట్ చేయకపోతే తనకు ఫోన్ చేయాలని సూచించారు. లైన్‌మెన్ అందరికీ ఎవరూ ఫోన్ చేసినా లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. చిన్న నీటిపారుదల శాఖ ఇరిగేషన్ శాఖపై చర్చ కొనసాగింది. ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాశ్ రెడ్డి చి న్న పొర్ల ఎంపీటీసీ తదితరులు మాట్లాడుతూ గతంలో చెరువులకు చేసిన పనులకు సంబంధించిన బిల్స్ రావటం లేదని పేర్కొన్నారు. చెరువుల సమస్యల కాలవల సమస్యలపై వైస్ ఎంపీపీ ఎల్లాగౌడ్ , కొల్లూరు సర్పంచ్, చిన్నపొర్ల గ్రామ సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి , లక్ష్మీ పల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ సభ దృష్టికి తీసుకుని వచ్చారు. తమ పరిధిలో ఉన్న వాటిని పనులు చేస్తానని, సంబంధిత శాఖ ఏఈ పేర్కొన్నారు. అనంతరం రెవెన్యూ శాఖ ఆర్ఐ శ్రావణ్ మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు త్వరలో వస్తాయన్నారు. రెవెన్యూ శాఖ సంబంధించిన నివేదికను ఆయన సభ దృష్టికి తీసుకువచ్చారు. మండల మహిళా సమాఖ్య పై సంబంధిత ఏపీఎం నిర్మల మాట్లాడుతూ మహిళా సంఘాలు సభ్యులు సభ్యులకు స్వయం ఉపాధి కింద ఇచ్చే సౌకర్యాలపై వివరించారు. వ్యవసాయం విద్య, వైద్య, ఐసీడీఎస్ తదితర శాఖల అధికారులు తమతమ నివేదికలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ , ఎంపీడీవో రమేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి, వైద్యశాఖ డాక్టర్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా డీ.రాజు



అలంపూర్ : తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా అలంపూర్ పట్టణానికి చెందిన, గద్వాల జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న సివిక్స్ అధ్యాపకులు డీ.రాజు నియమితులయ్యారు. గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు నల్లన జిల్లా ప్రధాన కార్యదర్శిగా, గద్వాల ప్రభుత్వ కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న తెలుగు అధ్యాపకులు జి.శేఖర్ జిల్లా ఉపాధ్యక్షులుగా, ధరూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్న రవి కోశాధికారిగా, ధరలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హిస్టరి అధ్యాపకులుగా పనిచేస్తున్న తులసి మహిళా జిల్లా కార్యదర్శిగా, మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామర్స్ అధ్యాపకులుగా పనిచేస్తున్న కే. నరసింహులు గౌరవ సలహాదారులుగా, మానవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకులుగా పనిచేస్తున్న శ్రీనివాసులు జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధ్యాపకులు డీ.రాజు పేర్కొన్నారు.

వివేకానంద యూత్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



అలంపూర్ : అలంపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు సోమవారం వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల 8వ, 9వ 10వ తరగతులు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలను, ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. క్విజ్, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ నెల 12న వివేకానంద జయంతి సందర్భంగా బహుమతులు అందజేయనున్నట్లు వివేకానంద యూత్ అధ్యక్షులు రజినీ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధాన కార్యదర్శి రంగస్వామి, యూత్ సభ్యులు కామాక్షి, సంజీవ నాయుడు, పాండు, ముస్తఫా, శేకర్, ప్రశాంత్, భరత్, వినోద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



నారాయణపేటటౌన్ : నారాయణపేట మండలం లోని బండగొండ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాఘవేందర్ రెడ్డి ఇటీవల ఉట్కూరు దగ్గర జరిగిన రోడ్డు ప్రమా దంలో మృతి చెందారు. దీంతో అనివార్య కారణాలవల్ల అంత్యక్రియలకు పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి హాజరుకాకపోవడంతో సోమవారం బండగొండ గ్రామానికి చేరుకొని కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త రాఘవేంద్రరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాఘవేందర్ రెడ్డి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

ప్రజల చేరువగా ఎమ్మెల్యే

- కాంగ్రెస్ పార్టీ పుర కౌన్సిలర్ ఎండీ సలీం



నారాయణపేటటౌన్ : ఈ నెల రోజుల పరిపా లనలో నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి ప్రజలకు చేరువగా ఉంటూ ప్రజా సమస్యలు తెలుసు కుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ పుర కౌన్సిలర్ ఎండీ సలీం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలకులుగా కాకుండా సేవకులుగా ఉంటూ నియోజకవర్గ ప్రజలకు మరింతగా చేరువవుతాని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్య ంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడ్డైనా ప్రజాపరిపాలన ప్రభుత్వం నెల రోజులు పూర్తి చేసుకోడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే మేనమామ, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి సలహాలతో నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తూనే మరోపక్క నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూన్నారన్నారు. చిట్టెం పర్ణికారెడ్డి ఎమ్మెల్యే గా ఎన్నికైన తర్వాత సీవీఆర్ భవన్ వేదికగా ప్రతి రోజు ప్రజా దర్బార్ నిర్వహించి వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను నేరుగా పలుకరించి వారిచ్చిన వినతులను సమస్యలను ఓపిగ్గా వింటూ సమస్యలు పరిష్కారమయ్యేలా కృషి చేస్తూ ప్రజలకు భరోసా కల్పించారన్నారు. గుడ్ మార్నింగ్ వాక్ నారాయణపేట కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజల ఇంటికే వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా అందరం కలసి నియోజకవర్గన్ని అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే ప్రకటించడం మార్పుకు గొప్ప సంకేతం అన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే , మాజీ డీసీసీ అధ్యక్షులు నియోజకవర్గ ఇంచార్జి కుంభం శివకుమార్‌రెడ్డి ల ఆధ్వర్యంలో నారా యణపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

బీజేపీతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం

- సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



జోగులాంబ గద్వాల : బీజేపీతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని సీపీఐ జిల్లా కార్యదర్శి బీ ఆంజనేయులు విమర్శించారు. సోమ వారం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బీజేపీ హట్టావో దేశ్ 'బచావో' బుక్ లెట్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ ప్రజా స్వామ్యం బీజేపీతో ప్రమాదంలో పడిందని, పార్ల మెంట్ విలువలు రాజ్యాంగ విధానాలు స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థలను తోలుబొమ్మాలుగా చేస్తున్నారని విమర్శించారు. 70సంవత్సరాల చరిత్రలో ఎన్నడు లేని విధంగా నేడు అన్నిరకాల రాజ్యాంగ బద్ధ సంస్థలు నిర్వీర్యం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పరిపాలన రాజ్యాంగ విధానాల ప్రతిపాదికన కాకుండా రాచరికి నియంతృత్వ పోకడలతో సాగుతుందన్నారు. విభిన్న మతాలు, కులాలు ,వర్గాలు, జాతులున్న ఈ దేశంలో విభిన్నమైన పార్టీ అని చెప్పుకుంటున్న బీజేపీ పూర్తిగా బహిర్గతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఆశన్న, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యరాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చెన్నయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఒరిజినైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, ఇన్సాఫ్ రాష్ట్ర నాయకుడు సాధతుల్లా,శాంతి రాజ్, కాశీం తదితరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్ : అదనపు ఎస్పీ



జోగులాంబ గద్వాల : ఇటిక్యాల, ఐజ పోలీస్ స్టేషన్ ల పరిధిలో TRACER, DELEGATE(రైతులు మిరప పంటల తెగుళ్ళకు ఉపయోగించే నీలి మందులు) కంపినీల పేరుతో నకిలీ మందులు అమ్ముతున్నా 8మంది నిందితులపై అయిజ పోలీస్ స్టేషన్లో 6గురి పై, ఇటిక్యాల పోలీస్‌స్టేషన్ లో-7గురి పై) కేసులు నమోదు చేసినట్లు అదనపు ఎస్పీ రవి తెలిపారు. వారి నుంచి TRACER-10 బాటిల్స్ (ఒక్కొక్కటి180%ఎశ్రీ), DELEGATE-10 బాటిల్స్ (ఒక్కొక్కటి180ఎంఎల్) స్వాధీనం చేసుకున్నట్లు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. అమాయక రైతులను ఆసరాగా చేసుకుని TRACER, DELEGATE (రైతులు మిరప పంటల తెగుళ్ళకు ఉపయోగించే నీలి మందులు) కంపినీల పేరుతో రైతులకు నకిలీ మందులు అమ్ముతున్నా సాతర్ల గ్రామం ఇటిక్యాల మండలానికి చెందిన శ్రీనివాస అగ్రో ట్రేడర్స్ డీలర్, ఐజ పట్టణం లోని జై కిషాన్ ఎంటర్ ప్రైజెస్ డీలర్లపై కంపనీ నిర్వహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు, అందుకు సహకరించిన మరో 6 గురి పై విచారణ అనంతరం కేసులు నమోదు చేసి నోటీస్‌లు జారీ చేయడం జరిగిందని తెలిపారు.

కేసుల వివరాలు..

TRACER, DELIGATE మందుల కంపెనీ వారు ఐజ, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లకు వచ్చి కొందరు వ్యక్తులు వారి పెస్టి సైడ్ షాప్స్ అయిన అయిజ లోని జై కిసాన్ ఎంటర్ ప్రైజెస్, ఇటిక్యాల మండలం సాతర్ల గ్రామం లోని శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్ వారు TRACER, DELIGATE (రైతులు మిరప పంటల తెగుళ్ళకు ఉపయోగించే నీలి మందులు) నకిలీ మందులను కంపెనీ పేర్లతో అమ్ముతున్నారని, అట్టి షాప్‌ల వారిని విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు ఇవ్వగా అయి జ పట్టణ పోలీసులు పట్టణములోని జై కిసాన్ ఎంటర్ ప్రైజేస్ షాప్ లో, ఇటిక్యాల పోలీసులు సాతర్ల గ్రామం లోని శ్రీనివాస ఆగ్రో ట్రేడర్స్ విచారించి చూడగా నిజమైన కంపనీ పేర్లుగా ఉన్నప్పటికీ బార్ కోడ్, స్కాన్ లను పరిశీలించగా TRACER, DELIGATE పేర్లలో నకిలీ మందులను అమ్ముతున్నట్లు గుర్తించి అయిజ, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లలో వారి పై కేసులు నమోదు చేయడం జరిగింది. అనంతరం ఎస్పీ రితిరాజ్, ఈ కేసులో అవి ఎక్కడ నుంచి వస్తున్నాయి.. ఎవరు సప్లయ్ చేస్తున్నారు.. వీటి వెనుక ఎవరెవరున్నరు.. అనే విషయాలను ఛేదించాలని ఆదేశించగా. సీసీఎస్ అధికారులు సిబ్బంది ఆయా షాప్‌ల ఒనర్లను విచారించగా వారు జావేద్ జమిల్ అనే వ్యక్తి దగ్గర తీసుక వచ్చి ఆమ్ముతున్నట్లుగా గుర్తించడం జరిగింది. (ఇందులో ఐజ షాప్ కు జావేద్ జమిల్ నేరుగా ఇవ్వగా, ఇటిక్యాల మండలం లోని సాతర్ల షాప్ కు జావీద్ హుస్సైన్ ద్వారా ఇచ్చినట్లు గుర్తించడం జరిగింది) , జావేద్ జమిల్‌తండ్రి ఎండీ ఇస్మాయిల్, పులికల్ గ్రామం, అయిజ మండలంను విచారించగా అతను ఇట్టి పేరు గల మందులను ఇండియా మర్ట్ అనే యాప్‌లో తరచూ సెర్చ్ చేయగా విజయ్ కుమార్ అనే వ్యక్తి జావేద్ జమిల్‌కు ఫోన్ చేసి తను సెర్చ్ చేసే పెస్టిసైడ్ లను తక్కువ ధరకు కంపనీ మందులను ఆన్లైన్‌లో తాము అందిస్తామని చెప్పి బ్యాంక్ అకౌంట్ లో డబ్బులు వేపించుకొని సప్లయ్ చేస్తున్నట్లుగా గుర్తించారు. విజయ్ కుమార్ అనే వ్యక్తి విష్ణు వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి దగ్గర తీసుక వచ్చి అమ్మూతున్నట్లు గా గుర్తించారు. అలాగే విష్ణు వర్ధన్ రెడ్డి రాజస్థాన్ కు చెందిన అంకిత్ లాటి, మరియు మధ్యప్రదేశ్ కు చెందిన సునైన కార్యం ల దగ్గర తీసుకువచ్చి సప్లయ్ చేస్తున్నట్లు గుర్తించడం జరిగింది. వీరి పై ఐజ పోలీస్ స్టేషన్ లో క్రైం నెం 175/2023 u/s 103,104 of trade mark Act,sec 63,64 of copy Right Act,sec -1,420,468 of IPC గా కేసు నమోదైంది. అలాగే ఇటిక్యాల పోలీస్ స్టేషన్ లో ఇదే సెక్షన్ కింద క్రైం నెం 139/2023గా కేసు నమోదు చేయడం జరిగింది. నిందితుల్లో అంకిత్ లాటి, సునైన కార్యంలు పరారీలో ఉన్నారు. మిగిలిన వారికి నోటీస్‌లు జారీచేసినట్లు తెలిపారు. త్వరలో వారిని కూడ అరెస్ట్ చేయటం జరుగుతుందని తెలిపారు. ఎంఎల్

స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు..

అయిజ పోలీస్ స్టేషన్ - (TRACER-9 బాటిల్స్ (ఒక్కొక్కటి180ఎంఎల్, DELEGATE-8 బాటిల్స్ (ఒక్కొక్కటి180ఎంఎల్)

ఇటిక్యాల పోలీస్ స్టేషన్-(TRACER-1 బాటిల్ (180ఎంఎల్, DELEGATE-2 బాటిల్స్ (ఒక్కొక్కటి180ఎంఎల్, స్వాధీనం చేసుకున్నారు.

ఛేదించిన విధానము..

జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు.. జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎన్.రవి సూచనలతో డీఎస్పీ పీ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సీసీఎస్ ఇన్స్పెక్టర్ రామ స్వామి ఆధ్వర్యంలో అయిజ ఎస్సై నరేశ్, ఇటిక్యాల ఎస్సై అశోక్ బాబు, సీసీఎస్ సిబ్బంది టెక్నికల్ ఎవిడెన్స్ ఆదారంగా చేసుకొని నేరాన్ని ఛేదించడం జరిగింది. మొత్తం 8 మందిలో ఇద్దరు పరారీలో ఉన్నారు. 6 గురు నిందితులను అరెస్టు చేసి 41 సీఆర్‌పీసీ నోటీస్ లు జారీచేయడం జరిగింది. త్వరలో మిగత ఇద్దరినీ కూడా అరెస్టు చేసి 41 సీఆర్‌పీసీ నోటీస్‌లు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కేసులో మరింత లోతైన విచారణ కొనసాగుతుంది. ఛేదించడంలో ప్రతిభ కనబర్చిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు .

రైతులకు సూచన..

రైతులు పెస్టిసైడ్ మందులు కొనేటప్పుడు జాగ్రత్త వహించాలని ఎస్పీ సూచించారు. కంపనీ రెట్లకన్న తక్కువ ధరకు ఇస్తున్నమంటే ఎవరిని నమ్మవద్దు, రైతులు షాప్స్ లలో మందులు కొన్నప్పుడు తప్పని సరిగా రశీదు పొందాలని సూచించారు. షాప్స్ యజమానులు కూడా కేవలం కంపనీ మందులను కంపనీ డీలర్ల దగ్గరే మాత్రమే తీసుకొని రైతులకు అమ్మాలని సూచించారు. ఆన్లైన్, గుర్తింపు లేని డీలర్ల దగ్గర పెస్టిసైడ్ మందులు కోని కేసులలో ఇరుక్కోవద్దు అని ఎస్పీ షాప్స్ యజమానులకు సూచించారు.

ఎస్పీకి అయోధ్య అక్షింతలు అందజేత



నారాయణపేటటౌన్ : వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సోమవారం అయోధ్య అక్షింతలను నారాయణపేట ఎస్పీ యోగేష్ గౌతమ్‌కు రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి పండరినాథ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీ రాష్ట్ర ప్రచార ప్రముఖ పగడాకుల బాలస్వామి, నారాయణపేట విశ్వహిందూ పరిషత్ గౌరవ అధ్యక్షులు క్యాతన్ రఘునాథ్, జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కడుదాస్, మేల్గిరి కాంట్లే, బజరంగ్దళ్ ప్రముఖ శ్రావణ్ కుమార్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగస్తుల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

కందనూలు : సమగ్ర శిక్ష ఉద్యోగస్తులకు రెండు మాసాల నుండి వేతనాలు రావడం లేదని సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా ప్రాజెక్ట్ అధికారి సమగ్రశిక్ష నాగర్ కర్నూల్ గోవిందరాజులు సమగ్ర శిక్ష ఉద్యోగస్తులు వినతి పత్రాన్ని సమర్పించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ జిల్లా సమగ్రశిక్షలో పనిచేస్తున్న 750 మంది సిబ్బందికి నవంబర్ - 2023 మరియు డిసెంబర్ -2023 నెల జీతాలు నేటికీ రాక పోవడంతోమండల స్థాయిలో పని చేస్తున్నవారి పరిస్థితి చాలా దయనీయంగా మారిందన్నారు. చాలీచాలని వేతనంతో పని చేస్తున్న లు డాటాఎంట్రీఆపరేటర్లు కోఆర్డినేటర్లు, కెజీబీవీ, మరియు మెసెంజర్లు లు చాలా మంది ఆకలికి అలమటిస్తున్నారు. ఇదే బాటలో జిల్లా కార్యాలయంలో పని చేస్తున్న సెక్టోరల్ అధికారులు, మరియు డాటాఎంట్రీఆపరేటర్లు కూడా జీతాలు లేకుండా పని చేయడం అత్యంత శోచనీయం మన్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు బరపటి వెంకటయ్య, సూర్య చైతన్య, షర్ఫుద్దీన్, నరుద్దీన్, వెంకటేశ్వర్ రెడ్డి, సిబ్బంది ప్రేమలత, పాషా, ఆంజనేయులు, వెంకట్ కుమార్, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

నవ తెలంగాణ- కోడేరు



మండల కేంద్రంలో సోమవారం సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఉమ్మడి జిల్లా స్థాయి కర్క్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ను కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవో బాలచందర్ సుజన్ చేతుల మీదుగా ప్రారంభించారు. విజేతలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ కరీం, ప్రవీణ్ రావ్ శ్రీనివాస్ రెడ్డి, దూ రెడ్డి సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పోడేండ్ల సురేష్, సాయిరాం రెడ్డి, మేస్త్రి కురుమయ్య, మిద్దె నాగేష్, మిద్దె రామకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు, చామంతి రాజు బాలరాజు యాదవ్, శరత్, నాగేశ్వర్ రెడ్డి, పుట్ట రాము తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల అబిష్టం మేరకే అభ్యర్థుల ఎంపిక

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం స్థాయిలో కార్యకర్తల అబిష్టం మేరకే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, ఆ దిశగా పార్టీ అన్ని సర్వేలు నిర్వహిస్తుందని కోఆర్డినేటర్ సభ్యులు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. తెలంగాణ భవన్ నందు నిర్వహించిన నిజామాబాద్ పార్లమెంట్ సమీక్ష సమావేశంలో పాల్గొని మంత్రి నిరంజన్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలపై నేటికి స్పష్టత లేదని కేవలం ఫ్రీ బస్సు ప్రయాణాన్ని మొదలుపెట్టి కాలయాపన చేస్తుందని ఆయన అన్నారు బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రజా పాలన పేరిట ప్రజలను కాంగ్రెస్ పార్టీ మభ్యపెడుతున్నారని ఇటీవల ప్రజా పాలనలో ఒక మహిళ రైతు మాకు ఏ గ్యారెంటీలు వద్దు కేసీఆర్ లాగా మాకు సకాలంలో రైతుబంధు ఇవ్వండని గట్టిగా ప్రశ్నించిందన్నారు.నాయకులకు కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు ఈ సమీక్ష సమావేశంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఆటో యూనియన్ కమిటీకి అభినందినలు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి పట్టణ బి ఆర్ ఎస్ కార్మిక విభాగం ఆటో యూనియన్ నూతన కమిటీని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభినందించారు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గంధం రాజు ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీను మరియు సభ్యులకు పూల బొకే ఇచ్చి వారిని సన్మానించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఆటో కార్మికుల జీవితాలు అల్లకల్లోలం అయ్యాయని ఫ్రీ బస్సు ప్రయాణాన్ని స్వాగతిస్తూనే అదే సమయంలో వీధిన పడ్డ ఆటో కార్మికుల సంక్షేమం మరిచారని ఈ ఆటో కార్మికుల సంక్షేమం కోసం చర్యలు తీసుకొని వారిని ఆదుకోవాలని ఆయన కోరారు ఆటో యూనియన్ సంక్షేమం కోసం కృషి చేస్తున్న నిరంజన్ రెడ్డికి రావుల చంద్రశేఖర్ రెడ్డికి ఆటో యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ పలు స రమేష్ గౌడ్ వాకిటి శ్రీధర్ ఆవుల రమేష్ నందిమల్ల అశోక్ కౌన్సిలర్లు బండారు కృష్ణ కంచె రవి పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బాచారం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

జాతీయ గణాంక మరియు పథకముల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఉన్న జాతీయ గణాంక శాఖ ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ వారు గృహ నిత్య అవసరాల వినియోగ మరియు ఖర్చుల తీరుపై సోమవారం బాచారం గ్రామంలోని 120 కుటుంబాలలో సర్వే నిర్వహించి నట్లు గణాంక శాఖ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహస్తుల నుండి వారి విద్యార్హతలు, ఖర్చులు, జీవన విధానం శైలి , వసతి, మొదలయిన సమాచారం సేకరించనని . ఈ సర్వే ను దేశ సుస్థిర అభివృద్ధిలో భాగంగా నిర్వహించే ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఈ సర్వేలకు సహకరించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. %చీూఉ% కు ఇచ్చిన సమాచారం పూర్తి గోప్యంగా ఉంచబడుతుంది అని, కచ్చితత్వమైన సమాచారం ఇచ్చి దేశ అభివృద్ధికై భాగస్వాములు అవ్వాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ నిమ్మల మశన్న , స్థానిక వార్డు సభ్యులు గడ్డిగోపుల ఆలివెల, స్థానిక అంగన్వాడీ టీచరు నిమ్మల శ్రీలత , గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగ శేషు, సిబ్బంది మాషన్న పాల్గొన్నారు.

అయిల్ల శ్రీనివాస్ గౌడ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

- టీపీ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాన్గుల దశరథం

నవతెలంగాణ-ఆమనగల్

తనకు ఓటు హక్కు కల్గిన నాటి నుంచి నేటి వరకు ఎత్తిన కాంగ్రెస్ జెండా ఎగురడమే లక్ష్యంగా కృషి చేస్తున్న టీపీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్‌కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ కాన్గుల దశరథం అన్నారు. సోమవారం ఆమనగల్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అవకాశవాద రాజకీయాలకు తావులేకుండా మూడు దశాబ్దాలుగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిత్యం పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే శ్రీనివాస్ గౌడ్‌ను అధిష్టానం గుర్తించాలని ఆయన వేడుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్నితానై నియోజకవర్గంలోని ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి నింపడంతో పాటు, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను వివరించి అధిష్టానాన్ని మెప్పించి ఒప్పించిన శ్రీనివాస్‌గౌడ్ ఈప్రాంత ప్రజల్లో ప్రత్యేక స్థానం పొందారని ఆయన చెప్పుకొచ్చారు. అలాంటి కరడుకట్టిన పార్టీ విధేయున్ని అధిష్టానం గుర్తించి ఆదరించి పార్టీ పట్ల కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపాలని దశరథం పార్టీ అధిష్టానాన్ని వేడుకున్నారు.

భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

నవతెలంగాణ-తలకొండపల్లి

భార్యను హత్య చేసిన కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష విధించిందని తలకొండపల్లి ఎస్ఐ సీహెచ్ శ్రీను తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన జంగయ్య జగన్, శరగొండ మండల పరిధిలోని జూపల్లి గ్రామానికి చెందిన లావణ్యతో ఐదేండ్ల క్రితం పెండ్లి జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు. జగన్ ఇతర మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో భార్యభర్తల మధ్య నిత్యం గొడవలు జరుగుతుండేవి. అడ్డుగా ఉన్న లావణ్యను అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ వేసుకుని 17/12/2021 రోజు రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో లావణ్య తలను గోడకు బలంగా కొట్టి హత్య చేసే ప్రయత్నం చేశాడు. ఆమెకు చెవిలో నుంచి రక్తం రావడంతో భయంతో కల్వకుర్తి ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. మృతురాలి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అనుమానం వ్యక్తం చేసిన భర్తను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించారు. ఈ కేసుపై వాదనలు విన్న కోర్టు జగన్‌కు జీవితకాలపు శిక్ష, రూ. 20 వేలు జరిమానా విధించినట్టు పోలీసులు తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా చేసిన సీఐ ఉపేందర్, ఎస్ఐ వరప్రసాద్‌ల, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-ఆమనగల్

నియోజకవర్గంలో సోమ వారం జరిగిన పలు శుభకార్యాల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ముందుగా కల్వకుర్తి పట్టణంలో జరిగిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ కార్యవర్గ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమనగల్ కడ్తాల్ మండలాల్లో జరిగిన పలు శుభకార్యాల్లో, పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కృష్ణ నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మలె మల్లేష్ గౌడ్, తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- డీఈఓ గోవిందరాజులు

నవ తెలంగాణ కందనూలు



సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధనలలో నూతన వ్యూహాలకు పదును పెట్టి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయులకు సూచించారు. బిజినపల్లి బాలుర ఉన్నత పాఠశాల, పాలెం ఉన్నత పాఠశాల, నాగర్ కర్నూల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఉన్నత పాఠశాలల ఫిజికల్ సైన్స్, మ్యాస్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో గోవిందరాజులు హాజరై మాట్లాడారు. తొలిమెట్టు లక్ష్య పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతులు కార్యక్రమంలో భాగంగా మౌలిక భాషాగణిత సామర్థ్యాల సాధన(ఎఫ్ఎస్ఎన్)పై చర్చించారు. శిక్షణలో పొందిన పరిజ్ఞానాన్ని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టు ఉపాధ్యాయులు బోధనలో నూతన వ్యూహాలకు పదును పెట్టి విద్యార్థులు పాఠ్యాంశాలపై సమగ్ర పట్టు సాధించే విధంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు పరచాల్సిన అవసరం ఉందన్నారు. పదో తరగతి విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి ని సారించాలని వార్షిక పరీక్షల్లో వచ్చే ప్రశ్నాపత్రాలపై అవగాహన కల్పించాలని డీఈవో సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించాలని వారాంతపు పరీక్షల ద్వారా విద్యార్థులకు విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తూ విద్యార్థులపై విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేసేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు కార్యాచరణ ప్రణాళికలు నిర్వహించాలని సూచించారు.పదో తరగతి పరీక్షల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందు నిలపాల్సిన బాధ్యత సబ్జెక్టు ఉపాధ్యాయులపై ఉందని ఆయన అన్నారు. పాఠశాల సముదాయ సమావేశాలను ప్రత్యక్ష వనరులుగా ఉపయోగించుకోవాలని ఉపాధ్యాయులు రూపొందించిన ప్రత్యేక బోధనోపకరణలను కాంప్లెక్స్ మీటింగ్ లలో ప్రదర్శిస్తూ ఇతర ఉపాధ్యాయులకు కూడా ప్రేరణ కల్పించాల్సిన అవసరం ఉందని డీఈఓ అన్నారు. అంతకుముందు ఆయన తిమ్మాజీపేట కేజీబీవీని పరిశీలించి కేజీబీవీలో పదో తరగతి, ఇంటర్మీడియట్ , ఎంసెట్ పరీక్షలలో కేజీబీవీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలన్నారు. సరఫరా చేయబడిన అభ్యాసన దీపికలను విద్యార్థుల చేత ప్రాక్టీస్ చేయిస్తే ఖచ్చితంగా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని డీఈఓ ఆయన అన్నారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందేలా ప్రత్యేక అధికారులు చొరవ చూపాలని ఆయన సూచించారు.

రెండో నిజాం పాలన నుండి విముక్తి పొందాం

- బొజ్జ అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ - ఉప్పునుంతల

తెలంగాణ ప్రజలు కోరుకున్న ప్రజాపాలనను సాధించుకున్నామని, రెండో నిజాం పాలన నుండి విముక్తి పొందామని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ అడ్వైజరీ కమిటి మెంబర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొజ్జ అమరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో తెలంగాణ సీఎంగా రేవంత్‌రెడ్డి గెలుపొందడం పట్ల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఆరు గ్యారంటీ పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. మహాలక్ష్మి పథకంతో ఎంతో మంది పేద మహిళలు లబ్ధిపొందుతున్నారన్నారు. చిరు వ్యాపారులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతున్న సమయంలో ఎనుముల రేవంత్‌రెడ్డి పార్టీని బలోపేతం చేస్తూ అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. మరో 20ఏండ్ల వరకు తెలంగాణలో కాంగ్రెస్‌కు ఢోకా లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సోదరుడు ఎనుముల జగదీశ్వర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరెడ్డి, కొండారాం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-తలకొండపల్లి

మండల పరిధిలోని కల్వకుర్తి నియోజకవర్గంలో ఆత్మగౌరవానికి, అహంకారానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆత్మగౌరవానికి పట్టం కట్టారని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అధికార నివాసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తలకొండపల్లి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రజాభవన్‌గా నామకరణం చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి వారం ప్రజాభవన్ లో ప్రజల సమస్యలను పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ప్రతి, వార్డులో, గ్రామంలో గుడ్ మార్నింగ్ కల్వకుర్తి పేరుతో పర్యటించి అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు డోకూర్ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు శ్రీశైలం, రమేష్ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రఘుపతి ఉపసర్పంచులు అజీజ్, బి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు టీ ప్రదీప్‌రెడ్డి, పి వెంకటయ్య, వి రాజు, సోప్పరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీపీ కొప్పు సుకన్య భాష

నవతెలంగాణ-యాచారం



ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాష సూచించారు. సోమవారం యాచారం మండల పరిధిలోని గున్ గల్, నంది వనపర్తి, మాల్, యాచారం, మంతన్ గౌరెల్లి, సింగారం గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ సంకల్పయాత్రపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్న 'సబ్ కా సత్ సబ్ కా వికాస్' పేరుతో సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. దేశం ఇవాళ అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందని చెప్పారు. ఈ యాత్ర దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కొనసాగుతుందని ఎంపీపీ పేర్కొన్నారు. వెహికల్ టీవీ లైవ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మండలాధ్యక్షులు తాండ్ర రవీందర్, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్, సర్పంచులు కాశమల్ల ఇందిరా, ఉప సర్పంచ్ కిరణ్ యాదవ్, ఇతర అధికారులతో, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వెలికి తీసేవి పత్రికలే

నవతెలంగాణ-కుల్కచర్ల/చౌడాపూర్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెలికి తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లేవి పత్రికలేనని చౌడాపూర్ తహసిల్దార్ ప్రభులు అన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో 2024 నవతెలంగాణ క్యాలెండర్ ను పంచాయితీ కార్యదర్శులు, స్థానిక నాయకులు, పాత్రికేయులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు పాత్ర చాలా కీలకమన్నారు. కార్యక్రమంలో వాల్య నాయక్ తాండ పంచాయతీ కార్యదర్శి అనసూయ,మందిపాల్ పంచాయతీ కార్యదర్శి స్వరూప,మక్త వెంకటాపూర్ పంచాయతీ కార్యదర్శి మహేందర్ రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది ప్రేమ్ కుమార్, బీజేపీ మండలాధ్యక్షులు బంధయ్య, యూవ మోర్చా అధ్యక్షులు శరత్,పరిగి అశోక్,పాత్రికేయులు విశ్వేంద్ర చారి,నర్సింహా,చందు,గిరి,తదితరులు పాల్గొన్నారు.



క్యాంపు కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే





నవతెలంగాణ-ఆమనగల్

కల్వకుర్తి పట్టణంలో ఉన్న అధికారిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సోమవారం కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాధవి రెడ్డి దంపతులు కుటుంబ సభ్యులతో పాటు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలతో సత్యనారాయణ వ్రతాన్ని నిర్వహించారు. అనంతరం కార్యాలయం ఆవరణలో లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యులు శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ ముదిరాజ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం, కోఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, మండల అధ్యక్షులు తెల్గమల్ల జగన్, యూత్ కాంగ్రెస్ కడ్తాల్ మండల అధ్యక్షులు కేతావత్ హీరాసింగ్ నాయక్, పట్టణ అధ్యక్షులు వస్పుల మానయ్య నాయకులు భాస్కర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, జహంగీర్ అలి, మలె మల్లేష్ గౌడ్, కృష్ణ నాయక్, అలీమ్, కేఎస్ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, నాసర్, వస్పుల శ్రీకాంత్, ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

- విద్యార్థులు సద్వినియోగించుకుని మంచి మార్కులు సాధించాలి
- జడ్పీటీసీ మర్రి నిత్యనిరంజన్‌రెడ్డి
- టీపీసీసీ సభ్యులు,ఎంఎస్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి

నవతెలంగాణ-మంచాల



ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన ఉచిత స్టడీ మెటీరియల్ ను సద్వినిగించుకొని 10 వ తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించి తమ భవిషత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని మంచాల జడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నోముల, మంచాల, జపాల్, తాళ్ళ పల్లి గూడ,ఆరుట్ల గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి మంచిగా చదువుకుని మంచి మార్కులు సాధించి పాఠశాలకు, గ్రామానికి, తల్లి తండ్రులకు మంచి పేరు తెచ్చి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. అనతరం టీపీసీసీ సభ్యులు, ఎంఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు నిరంజన్‌రెడ్డి మట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2016 నుంచి నియోజక వర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు సొంత ఖర్చులతో ఉచితంగా స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే సోమవారం మంచాల మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేసినట్టు తెలిపారు. కష్టపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు అండగా ఉంటామని తెలిపారు. మర్రి నిత్య నిరంజన్ రెడ్డి దంపతులను జపాల్ పాఠశాలలో ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించార. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు మంచాల సర్పంచ్ అని రెడ్డి జగన్ రెడ్డి, జపాల్ ఎంపీటీసీ లట్టు పల్లి చంద్ర శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ బకున మల్లప్ప, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల మల్లేష్, ఎంఎస్ఆర్ యువసేన అధ్యక్షులు టేకుల కమలాకర్ రెడ్డి, ఓరుగంటి లింగం గౌడ్, మాదగొని జంగయ్య గౌడ్, రావుల బాషా, బుగ్గ రాములు ఓరుగంటి మహేష్ గౌడ్, పాశం వెంకటేష్ గౌడ్, పల్లాటి జంగయ్య,పల్లాటి రవీందర్, ఎంపల్ల తిరుమల్ రెడ్డి,భూర శివ ,ప్రదీప్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి తదితరులు ఉన్నారు..

ముగిసిన చేతిరాల పోటీలు

నవతెలంగాణ -గట్టు

మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర సందర్భంగా గ్రామంలోని చేతురాల పోటీలను ఘనంగా నిర్వహించారు ఈ పోటీలలో సుమారుగా 100 మంది పైగా పోటీలో పాల్గొన్నారు ఇందులో 105 కేజీలు కర్ణాటక గ్రామానికి చెందిన అంపయ్య మొదటి బహుమతి 12 వేల రూపాయలు సర్పంచ్ సిద్ది రామప్ప చేతుల మీదుగా అందజేశారు 104 కేజీలు రెండో బహుమతి సూరి ఎనిమిది వేల రూపాయలు ఇంజన్న గౌడ్ చేతుల మీదుగా అందజేశారు మూడో ప్రైజ్ 103 కేజీలు నర్సింలు వీరికి 6000 చేత్రాల యూత్ అందజేశారు నాలుగో ప్రైస్ హటి 102 కేజీలు టిఆర్ఎస్ జంగిడి తిమ్మప్ప 4000 అందజేశారు ఐదో ప్రైస్ 100 కేజీలు జమీర్ వీరికి గ్రామ వార్డు మెంబర్లు 2000 రూపాయలు అందజేశారు అందజేశారు ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు రాజు గౌడ్ ఉప సర్పంచ్ ఉరుకుంద వాడు నెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

అభయహస్తం దరఖాస్తుల ఆన్లైన్లో నమోదు.

నవ తెలంగాణ మరికల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఐదు పథకాల దరఖాస్తుల ఆన్లైన్లో నమోదు కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ సింగ్ మరికల్ మండల ఎంపీడీవో కార్యాలయం లో అభయాస్త దరఖాస్తులను పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ మరికల్ మండలం 14471 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఆన్లైన్ అప్లికేషన్స్ సాయంకాలానికి మరికల్ మండలం 3000 అప్లికేషన్ నమోదైనట్లు తెలిపారు. ఇట్టి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు కార్యక్రమానికి ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ సునీత, ఉపతహసీల్దార్ లతారెడ్డి, ఎంపీఓ పావని, టీములవారీగా పరిశీలిస్తున్నారు.